NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com
# నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త

## ప్రకాశం జిల్లాలో లోపించిన పారిశుద్ధ్యం



2లో



## మళ్లీ ఢిల్లీకి

- రేపు హస్తినకు సీఎం రేవంత్‌రెడ్డి
- క్యాబినెట్ విస్తరణపై పార్టీ పెద్దలతో చర్చ!

2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 16-10-2024 | సంపుటి : 15 | సంచిక : 107 | పేజీలు : 12 | వెల : 5/-

# మట్కా కనికట్టు.. బతుకులు తాకట్టు!

- ప్రకాశం జిల్లాలో జోరుగా మహమ్మారి మట్కా
- యర్రగొండపాలెం 'బాబు' సెగ్మెంట్లో యథేచ్ఛగా ఆన్‌లైన్ మట్కా
- కోట్లు దాటుతున్న దందా, కొందరు రాజకీయ నాయకుల అండ
- ఓపెనింగ్ ఊరుకోనివ్వదు.. క్లోజింగ్ నిద్రపోనివ్వదు..!
- జోరుగా సాగుతున్న కంపెనీలు
- జిల్లాలో విస్తరిస్తున్నా పట్టించుకోని పోలీసులు
- మట్కా నిర్వాహకులతో పోలీసులు కుమ్మక్కయ్యారనే ఆరోపణ





బ్యూరో ఇంచార్జీ
(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్)- నీలగిరివార్త:
మట్కా మహమ్మారి కోరలు చాస్తోంది.పల్లెలు,పట్టణాలు అనే తేడా లేకుండా సగటు జీవి జీవితాన్ని నాశనం చేస్తోంది.వ్యాపారులు,కూలీలు,ఉద్యోగులు,రాజకీయ నాయకులు,యువత మట్కాకు అలవాటు పడి డబ్బులు పోగొట్టుకుంటున్నారు.మట్కాకు బానిసై ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలు జిల్లాలో ఇప్పటికే పలుచోట్ల జరిగిన్నాయి.రోజంతా కష్టపడి సంపాదించిన సొమ్మును జూదంలో పెట్టడంతో కుటుంబ పోషణ భారమై జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు.పోలీసులు అడపాదడపా దాడులు జరిపినా మట్కాను సంపూర్ణంగా నియంత్రించలేకపోతున్నారు.ఒకరిద్దరిని అదుపులోకి తీసుకుని..నిర్వాహకుల పై చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది.నిర్వహకుల నుంచి మమూళ్లు అందడంతో పూర్తిస్థాయిలో పట్టించుకోవడం లేదనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఓపెనింగ్,క్లోజింగ్ నంబర్ల పై బ్రాకెట్ నెంబర్‌కు వందరేట్ల చెల్లింపుతో మట్కా జూదం నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఓపెన్,సాయంత్రం 6 గంటలకు క్లోజింగ్ ఉంటుంది.మనం ఎంపిక చేసిన నెంబర్‌కు లాటరీ తగిలితే మళ్లీ ఆడేందుకు ఆసక్తి చూపుతున్నారు.ఇందులో లాటరీ త-గిలేవారు తక్కువ శాతం..డబ్బులు పోగొట్టుకునే వారే అధికంగా ఉంటారు. కార్మికుల నుంచి కాంట్రాక్టర్లు..వ్యాపారుల నుంచి రాజకీయ నాయకుల వరకు మట్కా జూదంలో పాత్రధారులే.కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు కూడా మట్కాలో డబ్బులు పెడుతున్నారంటే

మిగతా 2వ పేజీలో...



# రాడార్ వ్యవస్థ దేశానికి కీలకం

- కలాం జయంతిన శంకుస్థాపన హర్షనీయం
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- దామగుండంలో రాడార్ వ్యవస్థకు పునాదులు

నీలగిరి వార్త - వికారాబాద్ జిల్లా ప్రతినిధి:
మంగళవారం వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం దామ గుండం అటవీ ప్రాంతం నందు (వి ఎల్ ఎఫ్) వెరీ లో ఫ్రీక్వెన్సీ నేవీ రాడార్ కేంద్రంను రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి , నేవీ అధికారులతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రాజెక్ట్ దేశానికి అత్యంత ఉపయోగకరమైనదని , దేశం యొక్క బలమైన , భద్రత కోసం ఈ రకమైన స్టేషన్లు మన దేశానికి అత్యంత ముఖ్యమైనవి అన్నారు. ఈ సందర్బంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌కి కృతజ్ఞతలు తెలిపారు. దేశ భద్రత రక్షణ విషయంలో రాజకీయాలు చేయడం లేదని అన్నారు. పూర్వం కమ్యూనికేషన్ , సమాచారం కోసం ఈగల్ ,ఇతర పక్షులను ఉపయోగించే వారని, కమ్యూనికేషన్ వ్యవస్థను వేగంగా అభివృద్ధి చేస్తున్నామని , ఇతర కమ్యూనికేషన్‌ల వ్యవస్థను బలోపేతం చేస్తు ఉపయోగిస్తున్నామన్నారు. గత ముప్పై

మిగతా 2వ పేజీలో...

## భారీ వర్షాలతో అప్రమత్తం

- యస్‌పి ఏ.ఆర్ దామోదర్
- సహాయక చర్యలకు18 పోలీస్ టీములు ఏర్పాటు

బ్యూరో ఇంచార్జీ
(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) - నీలగిరివార్త :
గడిచిన రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్ని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన


మిగతా 2వ పేజీలో...



## తెలుగుదేశం నాయకులకు కిక్కు

- 90 శాతం వైన్‌షాప్‌లు టీడీపీ నేతలకే
- ఎమ్మెల్యేల కనుసన్నల్లోనే లాటరీ ప్రక్రియ
- అంతా ముందస్తు ప్రణాళిక ప్రకారమే
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఫైర్
- రాష్ట్రంలో ఇప్పటికే ఇసుక, గ్రావెల్, విద్య, వైద్యం..
- అన్నింటిలోనూ సిండికేట్స్‌దే రాజ్యం. యథేచ్ఛ దోపిడి
- ముందస్తు ప్రణాళికలతో దోచుకోవడంతో బాబు నేర్పరి
- చంద్రబాబు, ఎల్లో బ్యాచ్ బాగు కోసమే మద్యం పాలసీ
- వైన్ షాప్‌ల కేటాయింపు తర్వాత అదే తేటతెల్లం

2లో





## నీలి విప్లవం ద్వారా మత్స్యకారుల ఆదాయం పెంపు

- వచ్చే వేసవి కాలంలో చెరువుల సర్వే చేసి ట్రెంచ్ కొట్టించాలి
- ఆయిల్ పామ్ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి
- చెరువులో చేప పిల్లలను వదిలిన మంత్రి తుమ్మల

ఖమ్మం, నీలగిరివార్త ప్రతినిధి :
నీలి విప్లవం ద్వారా మత్స్యకారుల ఆదాయం పెరుగుతుందని, ఆ దిశగా ప్రభుత్వం నీటి వనరులలో ఉచితంగా చేప పిల్లలు విడుదల చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి

మిగతా 2వ పేజీలో...

# అచ్చుగుద్దినట్టు!

## కేసీఆర్ మార్గంలో రేవంత్ రెడ్డి!

(అనిల్ భగత్- జర్నలిస్ట్)
చావునోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల చక్రవర్తి పాలనకు చరమగీతం పడి రాష్ట్రంలో అగ్ర భాగంగా నిలిచింది కోల్ బెల్ట్ అంటే అతిశయోక్తి కాదేమో. రాష్ట్ర ఏర్పాటు మొదలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నియంత పాలన లోపాలను, కేసీఆర్ దత్తత పుత్రుడు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బరితెగింపు చర్యలను బహిర్గతం చేసి పోరాడింది ఏ రాజకీయ పార్టీల నేపథ్యం లేని పూట గడవని నిరుపేదలు అత్యంత సామాన్య కోల్ బెల్ట్ ప్రజలు, యువకులు మాత్రమే అనేది నేలమీద నిజం. పేదరికం నిరుద్యోగ సమస్యలకు పరిష్కారం సంక్షేమ పథకాలంటూ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలో పెద్దపీట మాత్రం మాజీ మావోయిస్టులకు వారి సానుభూతి పరులకు అర్బన్ మావోయిస్టులకు, సొంత పార్టీ కార్యకర్తలకు వారి బంధుమిత్రులకు మాత్రమే లబ్ది చేకూర్చడం దశాబ్ద కేసీఆర్ పాలనలో కొసమె-రుపుగా కనిపిస్తుంది. బ్రతుకుదేరువు లేక పొట్ట తిప్పలకు బొంబాయి దుబాయ్ వెళ్లే వలసలకు ముగింపు పలకాలని పాలకులు చేసిన పంచవర్ష ప్రకటనలు ప్రకటనలుగా మాత్రమే ఉండిపోయి వలస బతుకులను రవాణా చేసేందుకు పెరిగిన వాహనాల సంఖ్య చూడవచ్చు. లక్షల కోట్ల నిధులతో ప్రజల అవసరాలకు పనులు చెపట్టిన తరుణంలో తెరాస నేతలు

మిగతా 2వ పేజీలో...





## మళ్లీ ఢిల్లీకి

- రేపు హస్తినకు సీఎం రేవంత్‌రెడ్డి
- క్యాబినెట్ విస్తరణపై పార్టీ పెద్దలతో చర్చ!
- గురువారం హస్తినలో సీడబ్ల్యూసీ సమావేశం
- ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఆశావహులు

నీలగిరివార్త - హైదరాబాద్ :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రేపు (బుధవారం) మరోమారు ఢిల్లీకి వెళ్లనున్నారు. చాలాకాలంగా వాయిదా పడుతున్న రాష్ట్ర క్యాబినెట్ విస్తరణ విషయాన్ని ఈసారి తేల్చుకునే వస్తారని సమాచారం. దీంతోపాటు రాష్ట్రానికి సంబంధించిన కీలక విషయాలను హైకమాండ్ తో చర్చిస్తారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఈసారి సీఎం పర్యటనలో క్యాబినెట్ విస్తరణ అంశం కొలిక్కి వస్తుందని భావిస్తున్న ఆశావహులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు 10 నెలలు అవుతోంది. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో క్యాబినెట్ విస్తరణ జరగలేదు. ఇదే విషయమై అధిష్ఠానంతో చర్చించేందుకు రేవంత్‌రెడ్డి పలుమార్లు హస్తినకు వెళ్లినా పని కాలేదు. ఇటీవల జరిగిన హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికలకు ముందే క్యాబినెట్‌ను విస్తరించాలని అనుకున్నారు. అయితే, హైకమాండ్ పెద్దలు ఆ ఎన్నికలపై దృష్టి పెట్టడంతో క్యాబినెట్ విస్తరణ వాయిదా పడింది. ఈ నేపథ్యంలో రేపు జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో పాల్గొంటున్న రేవంత్‌రెడ్డి.. అనంతరం పార్టీ పెద్దలతో సమావేశమై క్యాబినెట్ విస్తరణ అంశంపై చర్చించి జాబితాతో తిరిగి వస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## అచ్చుగుద్దినట్టు!

మొదటిపేజీ తరువాయి..

మాత్రమే అపర కుబేరుల జాబితాలోకి చేరితే ఆత్మహత్యలో తెలంగాణ విద్యార్థులు, నిరుద్యోగులు దేశంలో అగ్రభాగాన నిలిచిందని ఎన్.సి.బి నేషనల్ క్రైమ్ బ్యూరో పేర్కొనడం గమనార్హం. దేశ ప్రజల బాగోగులు చూసుకునే వారు లేరంటూ దేశ వ్యాప్తంగా సంచరిస్తూ రాహుల్ గాంధీ ఇచ్చిన సందేశాలతో ప్రజలు ఆకర్షితులయ్యారు. దేశానికి వెన్నుముక యువత మాత్రమే అనే స్లోగన్ తో మరి ముఖ్యంగా నిరుద్యోగులు నిరుపేదలు యువకులు కాంగ్రెస్ పార్టీని బలమైన ప్రత్యర్థి పార్టీగా నిలుపడం జరిగింది. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పై తెరాస ప్రభుత్వం అణువణువునా ఉక్కుపాదం మోపిన వెనుకడుగు వేయక పోరు చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ మాటల పై నమ్మకం పెట్టుకున్న అత్యంత సామాన్య ప్రజలు రాష్ట్ర రాజకీయాల్లో మార్పు కోరుతూ హస్తానికి అభయహస్తం అందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు పది నెలలు దాటిపోయింది. మార్పు కోరుతూ పాలన వ్యవహారంలో రేవంత్ రెడ్డి తీసుకుంటున్న చర్యలు నిర్ణయాలతో ప్రజలు అసహనంగా ఉండటం కనిపిస్తుంది. ఉచిత బస్ ప్రయాణం, హైడ్రా, ఉపాధి లేక పెరిగిపోతున్న బాధితులను బలిపీఠము మీదకు నెట్టకుండా భరోసా ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఎంత ఉందో, అక్రమ నిర్మాణాలంటూ ప్రజలను బాధితులుగా చేసిన రియల్టర్లు అధికార యంత్రాంగం పై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనేది స్పష్టం. బాధితులు బలవంతులగా మారడానికి ఎక్కువ సమయం పట్టదనేది హిందూ సామ్రాట్ మరాఠీ టైగర్ బాల్ థాక్రే నుండి మాజీ ముఖ్యమంత్రులు తమిళ తల్లి జయలలిత, తెలుగు రాష్ట్రాలలో చరిత్ర సృష్టించి కేంద్రంతో తలపడి క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన ఎన్టీ రామారావు అనంతరం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావ్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల వరకు అణచివేతకు అగౌరవా నికి గురైనట్లు కనిపిస్తుంది. బాధితులుగా మారుతున్న ప్రజల ఆవేదనను అందుకుని అధికారం కోసం కాచుకుని ఉన్న అసంఘటిత శక్తులు మరింత బలపడడానికి అవకాశాలు లేకపోలేదు..

**ప్రజలే న్యాయ నిర్ణేతలు..**

ప్రజలే న్యాయ నిర్ణేతలు అనే పదం వింటే దేశంలో అత్యధికులకు గుర్తుకు వచ్చేది ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ, తెలుగు రాష్ట్రాలో మాత్రం స్వర్గీయ ఎన్టీ రామారావు అనడానికి మార్పుకోసం యువతకు వారు ఇచ్చిన ప్రాధాన్యత రాజకీయ అవకాశాలు సాక్ష్యంగా నిలుస్తాయి. ఆ తర్వాత మిగిలిన రాజకీయ నాయకులు కొందరు ఉండగా మావోయిస్టులు సైతం తమ ప్రకటనలో ప్రజలే న్యాయ నిర్ణేతలని పేర్కొనడం అందుకోసం ఓ గీత గీసుకున్న హక్కుల సంఘాలు కనిపిస్తాయి. న్యాయ నిర్ణేతలుగా నిలిచిన ప్రజలు, బాధితులు నమ్మకంతో ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తే అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాల ఏర్పాటుకు కృషి చేసింది తామే అంటూ అర్బన్ మావోయిస్టులు రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ పదవులు పొందుతూ ఇరువురు కలిసి ప్రజలను మరింత బాధితులుగా చేస్తున్నారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీకి నాయకులకు గల్లపెట్టగా ఉంటూ ప్రభుత్వాలకు సమాంతరంగా నడుస్తున్న అర్బన్ మావోయిస్టులు ఆర్థికంగా రాజకీయంగా రోజురోజుకు బలపడుతున్న తీరు చూస్తే భారత్ దేశ భవిష్యత్తు ఏమిటో అన్న సందేహంతో భారత మాత విలపిస్తోంది.

# ప్రకాశం జిల్లాలో లోపించిన పారిశుధ్యం

- ప్రజారోగ్యంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి
- సమస్యల వలయంలో జిల్లా ప్రజలు
- జిల్లాలో దోమల హంగామా
- పనిచేయని ఫాగింగ్ మిషన్‌లు
- ప్రజాప్రతినిధులు ఎక్కడ?

బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్)- నీలగిరివార్త :



వారంతా ప్రజాప్రతినిధులు.వారిని నమ్మి ఓటేసిన ప్రజలకు ఏ కష్టమొచ్చినాఅండగా ఉంటామని భరోసానివ్వాల్సిన నాయకులు.. వర్షాకాలం వచ్చిందంటే చాలు..సీజనల్ వ్యాధులు ప్రజల పై పడగ విప్పుతాయి.అతిసారం,విషజ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉంది.అయినప్పటికీ ప్రజారోగ్యం పై ప్రభుత్వ జిల్లాయంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం వ్యవహరిస్తోంది.పారిశుధ్య నిర్వహణ,శుద్ధ జలాల అందించడం పై ఆయా శాఖలు దృష్టి పెట్టడం లేదు.ఇక గ్రామాల పరిస్థితి అయితే మరింత అధ్వానంగా తయారైంది.గత వైసీపీ సర్కార్ హయాంలో పంచాయతీలకు నిధుల్లేక పారిశుద్ధ్యం పూర్తిగా పడకేసింది.ప్రజల ప్రాణాలుపోతున్నా ప్రభుత్వానికి మాత్రం ఏం పట్టడం లేదు.ప్రకాశంజిల్లా నిత్యం ఏదో సమస్య ప్రజలను వెంటాడుతూనే ఉంది.అసలే వర్షాకాలం సిజనల్ వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు.ఆయా గ్రామాలలో హంగామ చేస్తున్న దోమలు.మరికొన్ని చోట్ల దోమల నియంత్రణ కోసం ఫాగింగ్ మిషన్ కూడా ఇవ్వడం జరిగింది.కానీ అది మున్నాల ముచ్చటగానే మారింది.ఒకసారి మాత్రమే జిల్లాలో గల ఆయా పట్టణాలలో మాత్రమే ఫాగింగ్ చేయడం జరిగింది.ఇప్పటివరకు గ్రామస్థాయిలో దాని ఊసేలేదు. ఇప్పటికైనా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం స్పందించి ప్రజా సమస్యల పై పరిష్కారం అందించవలసిందిగా ప్రజాసంఘాలు కోరుతున్నారు.

జిల్లా రైతన్నల కరెంటు..కష్టాలు..

జిల్లా వ్యాప్తంగా తరుచూ విద్యుత్ సరఫరాలో కరెంటు కష్టాలు తప్పడం లేదు.చిన్నపాటి గాలి వానకు కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడం పరిపాటిగా మారింది.తరుచూ విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.చిన్నా చితక వ్యాపారాలు చేసుకునే వారు ఆర్థికంగా నష్టపోతున్నారు.ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి ప్రజా ఆరోగ్యం పట్ల,కరెంటు..కష్టాల పై శ్రద్ధ చూపించాలంటూ సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.


## సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా వెల్లడి

హన్మకొండ, నీలగిరివార్త :

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తునట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇటీవల కాలంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది పలు వ్యక్తిగత సమస్యలతో పాటు, శాఖపరమైన సమస్యలతో బాధపడుతున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ దృష్టి రావడంతో సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకోని వారి సమస్యలను పరిష్కరించేందుకుగాను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని పోలీస్ కంట్రోల్ రూంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఇందుకోసం కంట్రోల్ రూంకు చెందిన మహిళా ఏఎస్ఐ జ్యోతి ప్రియాంకను నోడల్ అధికారిగా నియమించడం జరిగింది. ఇకపై పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగతం కాని శాఖపరమైన సమస్యలు వుంటే నోడల్ అధికారి ఫోన్ నంబర్ 9948685494 ఫోన్ ద్వారా తమ ఫిర్యాదులు, సమస్యలను తెలియజేయాల్సి వుంటుంది. ఈ విధంగా వచ్చిన ఫిర్యాదులను సదరు నోడల్ అధికారి పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకవెళ్ళి సమస్య పరిష్కారం కొరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా సిబ్బంది తమ వ్యక్తిగత సమస్యలు, శాఖపరమైన సమస్యలు పోలీస్ కమిషనర్ ప్రత్యక్షంగా కలుసుకోని తెలియజేసేందుగాను ఇకపై పోలీస్ సిబ్బంది కేవలం ప్రతి శనివారం రోజున మాత్రమే పోలీస్ కమిషనరేట్ సిబ్బంది రావల్సి వుంటుందని. అలాగే పోలీస్ కమిషనర్ కలిసేందుకు వచ్చే సిబ్బందికి స్టేషన్ అధికారులు తప్పని సరిగా అనుమతి మంజూరు చేయాల్సింది వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు ఉత్తర్వులు జారీచేసారు.





## కలాంకు సీఎం సలాం!

**మాజీ రాష్ట్రపతికి నివాళి**

నీలగిరివార్త - హైదరాబాద్ :

భారతరత్న, మాజీ రాష్ట్రపతి స్వర్గీయ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నివాసంలో వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు కలాం చిత్రపటానికి నివాళులర్పించారు.

## రాడార్ వ్యవస్థ దేశానికి కీలకం

మొదటిపేజీ తరువాయి..

సంవత్సరాల నుండి మన దేశం కమ్యూనికేషన్ వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. దేశం బలమైన మిలిటరీని నిర్మించడానికి కట్టుబడి ఉందని , కొందరు వ్యక్తులు ఈ ప్రాజెక్ట్ గురించి తప్పుడు సమాచారాన్ని సృష్టిస్తున్నారని అన్నారు. ఈ ప్రాజెక్ట్ వల్ల పర్యావరణానికి హాని కలిగించదని పర్యావరణానికి ప్రకృతికి ఎలాంటి నష్టం జరగదని అన్నారు. దేశ రక్షణ భద్రత విషయంలో కేంద్రం మరింత కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణ శాఖ కు సంబంధించి నేవీ రాడార్ స్టేషన్ ను ప్రారంభించుకోవడం హర్షనీయమని, మిషన్ ను తాయారు చేసే అన్ని వ్యవస్తలు హైదరాబాద్ లో దుర్తింపు పొందినవని, దేశాముంటేనే మనముంటామని , మనముంటేనే ప్రాంత ముంటుందని అన్నారు. దేశ బద్రత కు సంబంధించిన విషయం లో రాజి పడకూడదని ఈ కార్యక్రమాన్ని ముందుకు కొనసాగించాలని కేంద్ర మంత్రి ని కోరడం జరిగిందన్నారు. దేశ బద్రతకు ముప్పు ఏర్పడే పరిస్తితుల నుండి కాపాడే రాడార్ కేంద్రాన్ని ప్రారంభిచడం హర్షనీయమన్నారు.

1990 సవత్సరం లో ఈ ప్రాజెక్ట్ తమిళనాడు లో ప్రారంభించారన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి నష్టం జరుగాలేదన్నారు.ఈ ప్రాజెక్ట్ వల్ల పర్యావరణానికి ఎలాంటి నష్టం వాటిల్లదని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండా సురేఖ,, ఎం పి లు కొండా విశ్వేశ్వరరెడ్డి, డికె అరుణ, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి, శాసనసభ్యులు రాంమోహన్ రెడ్డి, కాలే యాదయ్య, బి మనోహర్ రెడ్డి, నేవీ చీఫ్ అడ్మిరల్ ది నిష్ త్రిపాటి , సబ్ కలెక్టర్ ఉమా శంకేర్ ప్రసాద్, అదనపు కల్లెక్టర్ లింగ్యా నాయక్, ఉమా హారతి , నేవీ ఉన్నతాధికారులు, జిల్లా ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం నాయకులకు కిక్కు

- 90 శాతం వైన్‌షాప్‌లు టీడీపీ నేతలకే
- ఎమ్మెల్యేల కనుసన్నల్లోనే లాటరీ ప్రక్రియ
- అంతా ముందస్తు ప్రణాళిక ప్రకారమే
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఫైర్

నీలగిరివార్త - నెల్లూరు :



లాటరీ విధానంలో వైన్‌షాప్‌ల కేటాయింపులో 90 శాతం మద్యం దుకాణాలు టీడీపీ నేతలకే దక్కాయని, ఎమ్మెల్యేల కనుసన్నల్లోనే లాటరీ ప్రక్రియ కొనసాగిందని, అంతా ముందస్తు ప్రణాళిక ప్రకారమే జరిగిందని వైయస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడించారు. వైన్‌షాప్‌ల్లో మొత్తం ఎల్లో సిండికేట్‌దే దందా అని, రాష్ట్రంలో ఇప్పటికే ఇసుక, గ్రావెల్, విద్య, వైద్యంలో సిండికేట్స్‌దే రాజ్యం కొనసాగుతోందని, యథేచ్ఛగా దోపిడి జరుగుతోందని ఆయన తెలిపారు. ముందస్తు ప్రణాళికలతో దోచుకోవడంతో బాబు నేర్పరి అన్న కాకాణి, చంద్రబాబు, ఎల్లోబ్యాచ్ బాగు కోసమే మద్యం పాలసీ ప్రకటించారని, ఇప్పుడు వైన్ షాప్‌ల కేటాయింపు తర్వాత అదే తేటతెల్లం అయిందని చెప్పారు. డిస్టిల్లరీలన్నీ టీడీపీ నేతల ఆధ్వర్యంలోనే ఉన్నాయన్న మాజీ మంత్రి, చీప్ లిక్కర్‌ను తక్కువ ధరకు ఇస్తూ, ఇతర మద్యాన్ని ఎక్కువ ధరకు అమ్ముతారని.. నాసిరకం, పనికిరాని మద్యాన్నే తక్కువ ధరకు సరఫరా చేస్తారని చెప్పారు. బెల్ట్ షాప్స్ కూడా పుట్టగొడుగుల్లా రాబోతున్నాయన్న ఆయన, భవిష్యత్తులో మద్యాన్ని డోర్ డెలివరి కూడా చేస్తారని అభిప్రాయపడ్డారు.లిక్కర్ పాలసీతో సీఎం చంద్రబాబుకు, కూటమి నాయకులకు కిక్కెక్కుతుందేమో కానీ, తాగేవాడికి మాత్రం కక్కు రావడం ఖాయమని స్పష్టం చేశారు. వైన్‌షాప్‌లు దక్కించుకున్నవారు సిండికేట్లుగా మారి 60–40 లెక్కల్లో వాటాలు పంచుకుంటున్నారని ఆక్షేపించారు. లిక్కర్ షాప్‌ల కేటాయింపుల్లో సీఎం చంద్రబాబు మూడంచెల దోపిడీ విధానాన్ని అమలు చేస్తున్నారని కాకాణి దుయ్యబట్టారు. రాష్ట్ర స్థాయిలో సీఎం, నియోజకవర్గ స్థాయిల్లో ఎమ్మెల్యేలు, గ్రామ స్థాయిలో బెల్ట్ షాపులతో కిందిస్థాయి నాయకులు దోచుకుంటారని ఆరోపించారు.అందుకే వైన్‌షాప్‌ల డ్రాకు అవి ఎక్కడ ఉండాలనేది ప్రకటించలేదని గుర్తు చేశారు. ఇకపై మద్యం రేట్లతో పాటు, విక్రయ వేళల్ని కూడా నాయకులే నిర్ణయిస్తారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో లిక్కర్ ద్వారా వచ్చిన ప్రతి రూపాయి ప్రభుత్వ ఖజానాకే చేరిందన్న మాజీ మంత్రి, ఇప్పుడు టీడీపీ కూటమి పాలనలో లిక్కర్ సిండికేట్లు ఆ ఆదాయాన్ని పంచుకుంటున్నారని ఆరోపించారు.

## మట్కా కనికట్టు.. బతుకులు తాకట్టు!

మొదటిపేజీ తరువాయి..



అతిశయోక్తి కాదు.కొన్ని రోజులుగా జిల్లాలో మట్కాజూదరుల అరెస్టులను చూస్తే ఏ మేర మట్కా జరుగుతుందో తెలిసిపోతోంది..

**ఊరూరికీ ఏజెంట్ల వ్యవస్థ**

ముంబై మాఫియా కనుసన్నల్లో నడిచే మట్కా జూదం ఏజెంట్ల వ్యవస్థ మీద ఆధారపడి కొనసాగుతోంది.ప్రతి పట్టణంతో ఇద్దరు ముగ్గురు ఏజెంట్లను నియమించుకుని,వారు సేకరించే పందెం సొమ్ము నుంచి 20 శాతం కమీషన్‌గా ఇస్తున్నారు.ఈ ఏజెంట్ల మీద పర్యవేక్షణకు మునీంలు,వారి పై పట్వారీలు..అలా అధినేత వరకు ఉంటారు.వారికి వేర్వేరు కమీషన్లు ఉంటాయి..

నిఘా ఏర్పాటు చేశాం : జిల్లా యస్‌పి ఏ.ఆర్ దామోదర్

మట్కా జూదం నిర్మూలన పై నిఘా ఏర్పాటు చేశాం.జిల్లా కేంద్రంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా ప్రత్యేక దృష్టి సారించాం.తెలంగాణా నుంచి నడిచే మట్కా దందాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నాం.మట్కా నిర్వహిస్తున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్ని ఆయన పేర్కొన్నారు.

## భారీ వర్షాలతో అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ రానున్న 48 గంటలలో భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని, ప్రత్యేక బలగాలతో బందోబస్తు మరియు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయమని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అన్నారు.
చెరువులు,కుంటలు నిండి,లోతట్టు ప్రాంతాలు,గండి పడే అవకాశాల పై ముందస్తుగా క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని,ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు సహాయక చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఇద్దరు అడిషనల్ ఎస్పీలు,డిఎస్పీలు,సీఐలు,ఎస్సైలు సిబ్బందితో 18 టీములు ఏర్పాటు చేసినట్లు,ప్రతి టీములో 20 మంది సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ బలగాలు సహాయక చర్యల నిమిత్తం సిద్ధంగా ఉన్నారు. సహాయక చర్యల్లో పాల్గొనే బృందాలకు అవసరమైన లైటింగ్ సామాగ్రి, లైఫ్ జాకెట్లు, సహాయచర్యలు నిమిత్తం తాళ్లు, బ్యాటన్లు,జేసీబీ మొదలగు సామగ్రి సంసిద్ధంగా ఏర్పాటు చేసినట్లుగా ఆయన పేర్కొన్నారు.

## నీలి విప్లవం ద్వారా మత్స్యకారుల ఆదాయం పెంపు

మొదటిపేజీ తరువాయి..

శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం మంత్రి, ఖమ్మం అర్బన్ మండలం బల్లేపల్లిలో పర్యటించి రాయనిచెరువులో 26 వేల చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మత్స్యకారులు సంతోషంగా ఉండాలనే ఉద్దేశ్యంతో వారికి జీవనోపాధి కల్పించడం కోసం ప్రభుత్వం నీటి వనరులలో ఉచితంగా చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ఖమ్మం జిల్లాకు సంబంధించి 212 మత్స్యకార సహకార సంఘాలు,16 వేల మంది సభ్యులు ఉన్నారని, వీరందరికీ ఉపయోగపడే విధంగా 300 పైగా చెరువులలో సుమారు 60 లక్షల చేప పిల్లలు ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు. జిల్లా మొత్తం దాదాపు 150 కోట్ల చేపల వ్యాపారం గత కొన్ని సంవత్సరాలుగా జరిగినట్లు అధికారులు చెబుతున్నారని, ఇది చాలా సంతోషకరమని అన్నారు. గతంలో మనం ఆంధ్ర, వెస్ట్ బెంగాల్ నుంచి చేపలు తెచ్చుకునే వారమని, ఇప్పుడు మన చేపల కోసం ఇతర ప్రాంతాల ప్రజలు వస్తున్నారని మంత్రి తెలిపారు. తెలంగాణలో నీలి విప్లవం రావాలని, ఇతర రాష్ట్రాలకు మన చేపలను ఎగుమతి చేయాలని, చేపల మార్కెటింగ్ కు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. చేపలు వాసన రాకుండా, ఖరాబు కాకుండా వాహనాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. జిల్లాలో ఉన్న చెరువులను వచ్చే వేసవి కాలం కొలిచి ఆక్రమణలు జరగకుండా ట్రెంచ్ కొట్టించాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. రైతులంతా ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయాలని, 3 సంవత్సరాల వరకు అంతర్ పంటల ద్వారా ఆదాయం వస్తుందని, ప్రతి ఎకరానికి ప్రభుత్వం తరపున 50 వేల రూపాయల సబ్సిడీ అందిస్తామని అన్నారు. ఒక్క పంట వేస్తే మన ఖర్చులకు నేడు సరిపోవడం లేదని, మంచి లాభదాయక పంటలను సాగు చేయాలని మంత్రి రైతులకు సూచించారు. మన పిల్లలకు మనం తప్పనిసరిగా చదివించాలని, అదే పిల్లలను గొప్ప స్థాయికి చేరుస్తుందని అన్నారు. పిల్లలపై ఎప్పుడూ ఒక కన్ను వేసి ఉంచాలని, వాళ్లు ఏం చేస్తున్నారు గమనించాలని, గంజాయి వంటి చెడు అలవాట్ల బారిన పడకుండా కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ వి. రవి కుమార్, ఇన్చార్జి జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, మత్స్య సంఘం ప్రతినిధులు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త






# ఎడవల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




పెద్ద దోర్నాల నీలగిరి వార్త

పెద్దదోర్నాల మండలంలోని ఎడవల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం పెద్ద దోర్నాల మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. పత్తి. మిరప పంటలను పరిశీలించడం జరిగింది. రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాల వల్ల పంట పైరు లో ఉన్నటువంటి నీటిని కాల్వ ద్వారా బయటకు పంపే విధంగా చూడాలని రైతులకు సలహాలు ఇచ్చారు. ఎడవల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రం నందు ప్రకృతి వ్యవసాయం విధానము, దోర్నాల మండల సిబ్బంది రైతులకు తెగులు నివారణ కొరకు నీ మాస్త్రమును ప్రయోగాత్మకముగా తయారుచేసి రైతులకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా ఖర్చులు తగ్గించుకోవచ్చని అన్నారు. కషాయాల వినియోగం వలన ఎన్నో లాభాలు ఉన్నాయని రైతులకు తెలియజేశారు. రైతులకు సమావేశం నిర్వహించి,పంట ఈ క్రాప్ గురించి, ఫసల్ బీమా యోజన గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువ. మల్లికార్జున్ రెడ్డి, మండలవ్యవసాయ అధికారి డి.జవహర్లాల్ నాయక్, వీఏఏలు విశ్వనాథ్, సంధ్యా భాయ్, ప్రకృతి వ్యవసాయమండల విభాగము,ఎడపల్లి యూనిట్ సిబ్బంది,రాములు,రైతులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సి సి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బాలరాజు



ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతినిధి

కొయ్యలగూడెం మండలంలో 6 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ రాష్ట్రవ్యాప్తంగా పల్లెపండుగ పేరుతో ఒకేసారి రికార్డు స్థాయిలో సిమెంట్ రహదారుల నిర్మాణంతో పాటు అభివృద్ధి పనుల నిర్వహణకు చర్యలు తీసుకోవడం ఓ చారిత్రక ఘట్టమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు రహదారుల అభివృద్ధి పనులకు స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజు సోమవారం భూమి పూజ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో వీటిని నిర్మించనున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఈ పల్లెపండుగలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 4,500 కోట్లతో 30,000 పనులను చేపట్టనుందన్నారు. రాష్ట్రంలోని 13,324 గ్రామాల్లో ఒకేసారి నిర్వహించనున్నారు, ఇది గ్రామీణ అభివృద్ధికి పెద్ద దోహదం చేసే అవకాశం ఉందన్నారు ఈకార్యక్రమంలో %వీ=వా% చెల్లన్న దోర, ఎంపీడీఓ కిరణ్ ,ఎన్డీఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు మీడియా వారు తదితరులు పాల్గొన్నారు.

# 17వ తేదీన ప్రభుత్వ కార్యాలయాల్లో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (15 అక్టోబరు)



ఎమ్మిగనూరు పట్టణం ఈ నెల 17 న కూటమి రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహిస్తున్నారు. ఎమ్మిగనూరుటౌన్ పోలీస్ స్టేషన్. ఎమ్మార్వో ఆఫీస్. రూరల్ పోలీస్ స్టేషన్. ఎంఈఓ ఆఫీస్. నందవరం మండలం. పోలీస్ స్టేషన్. ఎమ్మార్వో ఆఫీస్. ఎంఈఓ ఆఫీస్. ఎండిఓ ఆఫీస్ ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పకుండా వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి రాముడు. జిల్లా కార్యదర్శి రమేష్. ఎమ్మిగనూరు మండలం కార్యదర్శి బోయ గోవిందు బోయ ఆనంద్ బోయ రంగారెడ్డి బోయ రామప్ప బోయ నరసింహులు బోయ చిన్న నరసింహులు బోయ తిమ్మయ్య బోయ పులి కొండ తదితరులు తెలియజేయడం జరిగింది.

# అనాధ వృద్ధుడిని హక్కున చేర్చుకున్న పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ



ఎమ్మిగనూరు నీలగిరి వార్త (15 అక్టోబరు)

ఎమ్మిగనూరు పట్టణంలో రాత్రి 8:00 గం"సమయంలో గుర్తు తెలియని అనాధ వృద్ధుడు ఆర్ టీ సి బస్టాండ్ లో ఫిట్స్ తో కొట్టుమిట్టాడుతుండగా ప్రయానికులు గమనించి వెంటనే ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు సమాచారం ఇచ్చారు డాక్టర్లు స్పందించక పోవడంతో పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ జిల్లా అధ్యక్షులు సాతర్ల ప్రసాద్ కు సమాచారం అందించారు హుటాహుటిన వ్యవస్థాపకులు సింగనేటి నరసన్న వెళ్ళి అనాధ వృద్ధుడను హాస్పిటల్ కు తీసుకెళ్ళి డాక్టర్లతో మాట్లాడి ఆక్సీజన్ బాటిల్ పెట్టి వైద్యం అందించారు . పేసెంట్ కు ఫిట్స్ రావడంవలన స్పృహలో లేనందున మలమూత్రాలు బట్టలలోనే వెల్తున్నాయి సింగనేటి నరసన్న సభ్యులు తిమ్మాపురం రోగెన్న మాచిపోయిన బట్టలు గడ్డం తల వెంట్రుకలు తోలగించి శుభ్రపరచారు ప్రస్తుతం అనాథ వృధ్ధడను కమిటీ సభ్యులు చూసుకుంటున్నారు ఎవరైన పెద్దయన సమాచారంతెలిస్తే బందువులకు తెలపాలని అనాథ వృధ్ధుడి అడ్రస్ తెలిస్తే పట్టన సిఐ సుదర్శన్ రెడ్డి సార్ గారికి లేదా పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీకి సమాచారం అందించాలని కోరుచున్నాము సెల్ నెంబర్ 9676390060.

# రోడ్డుపై మిరప నాటు నాటుతున్న మహిళలు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 15.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, అయిన ముక్కుల గ్రామం, దూదేకుల కాలనీలో రోడ్లపై మిరప నారు నాటుతున్న మహిళలు. రాజకీయ నాయకులుఓట్ల కోసం వస్తారు కానీ,మా కాలనీలో రోడ్ల పరిస్థితిని పట్టించుకున్న రాజకీయ నాయకులు లేరనిఆ కాలనీ మహిళలు సోమవారం వాపోయారు. మా కాలనీ నిర్మించిన తర్వాత ఒక బజారుకు మాత్రము కొంత దూరము సిసి రోడ్డు వేశారు కానీ. కర్నూలు గుంటూరు జాతీయ రహదారి నుండి( బీసీ ), దూదేకుల కాలనీ లోనికి వెళ్లాలంటే మోకాలు లోతు ,గుంతలు పడి ఉన్నాయి. రెండు రోజుల నుండి వర్షం కురవడంతో రోడ్డు మీద ఉన్న గుంతలన్నీ నీళ్లతో నిండి ఉన్నవి. రాత్రిపూట రోడ్డుపై నడవాలంటే ప్రజలు భయాందోళన చెందుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు నడవలేకఅనేక ఇబ్బందులు పడుతున్నారు. దూదేకుల కాలనీ రోడ్లన్నీ బురద, నీళ్లతో ఉంటాముతో ఎక్కడ అడుగు పెట్టాలో తెలియక గుంతలలో అడుగుపెట్టి వృద్ధుడు అక్కడే పడిపోతున్నారు. అధికారులకు,రాజకీయ నాయకులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకున్న నాథుడు కరువయ్యారని దూదేకుల



కాలనీ ప్రజలు వాపోయారు. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు, రాజకీయ నాయకులు స్పందించి( బీసీ) కాలనీకి రోడ్డు వేయాలని బీసీ కాలనీ ప్రజలు కోరుతున్నారు. మరియు అయిన ముక్కుల గ్రామంలో నీ బీసీ కాలనీ లో ఉన్న నీళ్ల ట్యాంక్ నుండి ఆంజనేయ స్వామి గుడి వరకు రోడ్లన్నీ బురదమయంతో, రోడ్లమీద ఉన్న గుంతలలో మీరు నిలవడంతో, స్కూలుకు వెళ్లే పిల్లలు, విద్యార్థిని విద్యార్థులు, వృద్ధులు నడవ




ప్రకాశం : దోర్నాలలో రోడ్డుపై మిరపనారు నాటిన మహిళలు

లేకఅనేక ఇబ్బందులు పడుతున్నారు. వీధిలైట్లు కూడా వెలగక పోవటంతో, రాత్రిపూట పాములు తేళ్లు రోడ్లపై కివస్తున్నాయి, పంచాయతీ కార్యదర్శి కి లైట్లు వేయమని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు అని, అయిన ముక్కల గ్రామ ప్రజలు వాపోతున్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు, రాజకీయ నాయకులు, స్పందించి నీళ్ల ట్యాంక్ నుండి ఆంజనేయ స్వామి గుడి వరకు రోడ్డును నిర్మించాలని, వీది లైట్లు వేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# న్యూ లక్ష్మీపురంలో వీధి కుక్కల స్వైర విహారం

## 5 మూగజీవాలను చీల్చి చెండాడిన వీధి కుక్కలు

ముదిగొండ నీలగిరి వార్త అక్టోబర్ 15

ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో గుండెల వెంకటేశ్వర్లు యాదవ్ అనే గొర్ల కాపరి కి చెందిన 3 గొర్రెలు 2 మేకలను అతి కిరాతకంగా వీధి కుక్కలు చంపి తిన్నాయి.. గత కొద్ది రోజుల క్రితమే వెంకటగిరి కాలువ కట్ట సమీపంలో మరియు నేషనల్ హైవే న్యూ లక్ష్మీపురం అండర్ పాస్ కింద కుక్కలను పట్టేవారు ఎక్కడ నుంచో తీసుకువచ్చి న్యూ లక్ష్మీపురం పరిసర ప్రాంతాలలో వదిలి వెళ్లడంతో సుమారు 100 కుక్కలు గ్రామంలో స్వైర విహారం చేస్తూ గుంపులుగా సంచరిస్తూ.. దాడులకు తెగబడుతున్నాయి. దీంతో



ప్రజలు వాటిని చూస్తేనే బెంబేలెత్తిపోతున్నారు.గ్రామాల్లో వీధి కుక్కలు భయాందోళనకు గురి చేస్తున్నాయి. వాహనాలపై వెళు న్న వారిపై దాడులకు పాల్పడుతుండటంతో ఆందోళన చెందుతున్నారు. పౌల్ట్రీ యాజమానులు చనిపోయిన కోళ్లను ఆరు బయట పడవేయడంతో పాటు, చికెన్ సెంటర్ల నిర్వాహకులు మాంసాన్ని వ్యర్థాన్ని ఎక్కడ పడితే అక్కడ పడ వేస్తుండటంతో కుక్కల సంచారం ఆయా ప్రాంతాలలో ఎక్కువగా ఉంటుంది. మాంసానికి అలవాటు పడిన కుక్కలు మహిళలు, చిన్నారులపై దాడులు చేస్తున్నాయి. అలాగే లేగదూడలపై, మూగ జీవాలపై దాడులు చేసి చంపి తింటున్నాయి. కుక్కల నియంత్రణ లేకపోవడంతో గ్రామాలలో కుక్కల సంఖ్య గణనీయంగా పెరిగింది. కుక్కల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఖమ్మం నగరాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

**నిపుణుల కమిటీ సూచనల ప్రకారం రిటైనింగ్ వాల్ డిజైన్**

**పేదలకు పునరావాసం కల్పించిన తర్వాత ఆక్రమణల తొలగింపు**

**ఖమ్మంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్15:

రాష్ట్రంలోని ఇతర నగరాలకు, పట్టణాలకు మన ఖమ్మం నగరం ఆదర్శంగా ఉండే విధంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్ సారథి నగర్ లో పర్యటించి టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన స్మార్ట్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో అకస్మాత్తుగా భారీ వరదలు వచ్చినప్పటికీ ప్రాణ నష్టం అధికంగా జరగకుండా ప్రజలలో ఉంటూ సేవలు అందించిన ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మున్నేరు వరద, చెరువుల నుంచి వచ్చే వరద పట్టణాన్ని ముంచే పరిస్థితి మరోసారి రాకుండా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి, వరద ఎటు నుంచి వచ్చి ఎలా వెళ్లాలో డిజైన్ చేసేందుకు నిపుణుల కమిటీని నియమించమని ముఖ్యమంత్రిని కోరడం జరిగిందని, భవిష్యత్తులో ఎటువంటి తప్పులు జరగకుండా పకడ్బందీగా వరద నివారణ చర్యలు ప్రభుత్వం చేపడుతుందని మంత్రి అన్నారు. ప్రస్తుతం నిర్మించే మురుగునీటి కాలువల డిజైన్ సైతం పక్కాగా ఉండాలని, మురికి కాలువ నిర్మాణం చివరి వరకు వెళ్లే విధంగా చూడాలని, వీటి నిర్మాణం వల్ల భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు రావద్దని మంత్రి ఇంజనీర్లకు సూచించారు. నాలాలు, నీటి ప్రవాహాలలో ఉన్న ఆక్రమణలను తొలగించే సమయంలో మానవతా దృక్పథంతో ఉండాలని మంత్రి తెలిపారు. ఆక్రమణలలో ఉన్న పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు మరో చోట అందించి, వారిని తరలించిన తర్వాత ఆక్రమణలను తొలగించాలని మంత్రి తెలిపారు. ఆక్రమణలు తొలగించిన తర్వాతనే నిర్మాణ పనులు ప్రారంభించాలని, ఆయా డివిజన్ల లో కార్పొరేటర్లు పేద ప్రజలతో చర్చించి వారికి మెరుగైన పునరావాసం కల్పించి, వచ్చే వర్షాకాలం నాటికి కాలువ నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చూడాలని మంత్రి అన్నారు. వరద నివారణ చర్యలకు ప్రభుత్వం వందల కోట్లు ఖర్చు చేస్తుందని, వీటిని సరిగ్గా వినియోగించుకోవాలని, మురికి కాలువ నిర్మాణాలు నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన మురికి కాలువల నిర్మాణాలు పనులు పూర్తి చేసుకోవడం వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగు పడుతుందని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యం బాగుంటుందని ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు సహకరించాలని మంత్రి కోరారు. నగరంలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలు తడి, పొడి చెత్త వేర్వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని, చెత్తను కాల్వలో వేయవద్దని మంత్రి ప్రజలకు సూచించారు. రాష్ట్రంలోని ఇతర నగరాలకు ఖమ్మం ఆదర్శంగా నిలవాలని, ఇందుకు మనమంతా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి, కార్పొరేటర్ కమర్తపు మురళీ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దళితబంధు యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా అధికారులతో సమీక్షించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్15:

లబ్ధిదారులు దళిత బంధు యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంజూరైన దళితబంధు యూనిట్ల స్థితిగతులపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతకాని మండలంలో స్యాచురేషన్ పద్ధతిలో 3 వేలకు పైగా దళిత బంధు యూనిట్ లు మంజూరు చేసుకుని గ్రౌండ్ చేశామని అన్నారు. 800 పైగా దళిత బంధు యూనిట్ లకు రెండో విడత యూనిట్ల గ్రౌండింగ్ త్వరలో చేయనున్నట్లు ఆయన అన్నారు. రెండవ విడతలో మంజూరు చేసిన దళిత బంధు యూనిట్ లను ప్రతి 15 రోజులకు ఒకసారి పరిశీలన చేయాలని, దీనికి సంబంధిత అధికారులకు బాధ్యతలు అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు. మొదటి విడతలో మంజూరు చేసిన దళిత బంధు యూనిట్లలో పశుసంవర్ధక




శాఖకు సంబంధించి 492, వ్యవసాయ యంత్రాంగం కు సంబంధించి 223, వాహనాలు 430, ఇతర 242 యూనిట్ లు డైవర్ట్ కావడం జరిగిందని, ఇవి ఎక్కడికి డైవర్ట్ అయ్యాయో గమనించాలని, దీనికి గల కారణాలను తెలుసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. వేణు మనోహర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, చింతకాని ఎంపిడిఓ రామయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్ లో సమీక్ష సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్



**జహీరాబాద్ నీలగిరి వార్త 15:**
హైదరాబాద్ గాంధీ భవన్ లో ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపా దాస్ మున్షి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, మంత్రి పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య




**ఎల్లారెడ్డి నీలగిరి వార్త:**
ఎల్లారెడ్డి మండలం మల్లాయి పల్లి గ్రామానికి చెందిన గడ్డం భూమయ్య గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నాడు ఎలాంటి చికిత్స తీసుకున్నా కూడా అతని ఆరోగ్యం నయం కాకపోవడంతో డబ్బులు వృధాగా ఖర్చు అవుతున్నాయని బాధపడుతుండేవాడు తేదీ 15వ తారీఖు నాడు ఇంటి నుండి బయటకు వెళ్తున్నాను అని చెప్పి ఇంటి నుండి వెళ్ళినాడు ఆ తర్వాత భూమయ్య భార్య అయిన పద్మకు తన గ్రామస్తులు తన భర్త ఆయన భూమయ్య గ్రామ శివారులో గల గడ్డం లక్ష్మీకాంతం గారి పొలంలో గల చింత చెట్టుకు చీరతో ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడని చెప్పగా ఇట్టి విషయమై పద్మ ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపినారు.



**ఎల్లారెడ్డి నీలగిరి వార్త:**
అంబేద్కర్ యువజన సంఘం విలేజ్ మాచాపూర్ నూతన కమిటిని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్ల.సురేందర్ సమక్షంలో ఎల్లారెడ్డిమండల అధ్యక్షుడు అమృత రావు గారి అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమిటీ ఈ క్రింది విధంగా ఉన్నది అధ్యక్షుడు ఆర్ల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు బైరం రాజేందర్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి బాలరాజ్ కార్యదర్శి ఆర్ల కమలాకర్. కాశీరాం. కోశాధికారి బేరం కాచయ్య సలహాదారులు బేరం రాజు ఆంధల సాయిలు ఈ కార్యక్రమం డివిజన్ అధ్యక్షులుమర్లు సాయిబాబాఉపాధ్యక్షులు మర్లు సాయిలుమండల ఉపాధ్యక్షులు ఎడ్ల రవి ప్రధాన కార్యదర్శి కుసుల కంటి సాయిలు పట్టణం కన్వీనర్ ఎర్రోళ్ల ఎల్లు బాబు విలేజి విజయరావు పద్మారావు అమృతరావ్ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్




**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రాజంపేట మండలం, అర్గొండ గ్రామానికి చెందిన సిందుజకి అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యులు వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న సిందుజా కుటుంబసభ్యులు ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకురాగా మదన్ మోహన్ వెంటనే స్పందించి ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 2,50,000 రూపాయల ఎల్ఓసి ఇవ్వడం జరిగింది.

# కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా ఉపాధ్యాయులకు పోస్టింగ్స్ కేటాయింపు

**అనివార్య కారణాలవల్ల (03) పోస్టింగ్స్ నిలుపుదల**

**జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ**





**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 15:**
మెదక్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయం సమావేశం హాల్ లో మంగళవారం రోజు కౌన్సిలింగ్ ప్రక్రియ నడుమ 269 ఉపాధ్యాయులకు పోస్టింగ్స్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి ఎస్ సి -2024 నియామకాల్లో భాగంగా మెదక్ జిల్లా నుండి ఎంపిక కాబడిన ఉపాధ్యాయు లకు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించి వివిధ పాఠశాలల్లో పోస్టింగ్స్ ఇవ్వడం జరిగిందని అన్నారు.అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలను పాటిస్తూ కౌన్సిలింగ్ ప్రక్రియ చేపట్టడం జరిగిందని మొత్తం-272 మంది ఉపాధ్యాయులు ఎంపిక కాగా ముగ్గురు పోస్టింగ్ అనివార్య కారణాలవల్ల పక్కన పెట్టడం జరిగిందని, మొత్తం 269 వివిధ కేటగిరీలో కౌన్సిలింగ్ ద్వారా పోస్టింగ్ కేటాయించడం జరిగిందన్నా రు.నూతనంగా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టే ఉపాధ్యాయు లు జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ పలు సూచనలు చేస్తూ విద్యార్థిని,విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను బోధించడంతోపాటు భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది ఉత్తమ ఉపాధ్యాయులుగా పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు గా తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# సరళీకృత చెల్లింపు పథకం ఎల్ ఆర్ ఎస్ ద్వారా భూములు క్రమబద్దీకరణ

**జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 15:**



మెదక్ మున్సిపాలిటీలోని 2 వ వార్డు అవుసులపల్లి పరిధిలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరళీకృత చెల్లింపు పథకం ఎల్ ఆర్ ఎస్. ద్వారా భూములు క్రమబద్దీ కరణకు వచ్చిన దరఖాస్తులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులు ఆదేశించారు. సంబంధిత అధికారులతో కలిసి సరళీకృత చెల్లింపు పథకం ఎల్ ఆర్ ఎస్.ద్వారా భూములు క్రమబద్ధీకరణపై అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మెదక్ మున్సి పాలిటీ పరిధిలో 3782 ఎల్ ఆర్ ఎస్.దరఖాస్తు లను త్వరిత గతిన పరిష్కరిం చాలన్నారు.మెదక్ జిల్లాలోని మున్సిపల్, పరిధిలోని లేఅవుట్ల క్రమబద్ధీకరణ పారిదర్శకంగా చేపట్టాలన్నా రు.జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను శాఖల సమన్వయము క్రమబద్ధీకరణ క్రమంలో తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈడీఎం సందీప్,ఇరిగేషన్ ఈ ఈ,రెవిన్యూ,ఆర్ ఐ లక్ష్మణ్, మున్సిపాలిటీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలి

**ధరణి పెండింగ్ దరఖాస్తులపై తహాసిల్దార్లతో సమావేశమైన జిల్లా కలెక్టర్**

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 15:**



మెదక్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయ కలెక్టర్ ఛాంబర్ లో మంగళవారం రోజు ధరణి దరఖాస్తులు పెండింగ్స్ పై సంబంధిత తహాసిల్దారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కా రానికి తీసుకున్న చర్యలపై మండలాల వారీగా తహాసిల్దా ర్లను అడిగి తెలుసు కున్నారు. రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తర్వాత సంబంధిత దరఖాస్తులు ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి పరిష్కరించాలని అన్నారు. మెదక్ జిల్లాలో పెండింగ్స్ లో 3000 ధరణి దరఖాస్తులు ఉన్నాయన్నారు.30 జూన్ వరకు ఏవైతే పెండింగ్ ధరణి దరఖాస్తులు ఉన్నాయో వాటిని వెంటనే త్వరితగతిన కలెక్టరేట్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని ముగించాలన్నారు.ఈ దరఖాస్తులకు ముగింపుకు వారం గడువు తేదీ ఇస్తున్నట్టు ఆయన తెలిపారు.జెన్యూన్ పట్టాదారు విషయంలో తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఇనాం భూముల కేసుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి పరిష్కరించా లని అన్నారు.మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని,గ్రామస్థాయి పెరిగిన రీ సెటిల్మెంట్ రికార్డ్ లు ఆర్ ఎస్ ఆర్.విషయంలో కా స్రా,సంబంధిత బేస్ రికార్డ్ ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.ధరణి దరఖాస్తులను తిరస్కరించిన పక్షంలో అందుకు స్పష్టమైన కారణా లు,సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు స్పష్టంగా అప్ లోడ్ చేయాలని,అలా చేయడం వల్ల ప్రజలకు ఎందుకు దరఖాస్తు తిరస్కరించారనేది అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు.కొన్ని సమస్యలు తహసిల్దార్ స్థాయిలో,మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో,మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో ఉన్న దరఖాస్తులపై పక్కా ప్రణాళికతో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని మండలాల తహాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనుల్లో యూటర్న్ సమస్యల వలన ప్రజలకు అవస్థలు

**- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్15):**



జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఎల్. బి. నగర్ నుంచి దండు మల్కాపూర్ వరకు నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనుల వలన హయత్ నగర్ లో యూటర్న్ ల సమస్య ప్రధానంగా మారిందని స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు ట్రాఫిక్ మరియు జాతీయ రహదారుల రోడ్డు విస్తరణ అధికారులతో కలిసి హయత్ నగర్ లోని పుల్లారెడ్డి స్వీట్ హౌస్ వద్ద ఎల్. బి. నగర్ నుండి దండు మల్కాపూర్ వరకు నిర్మిస్తున్న జాతీయ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనుల వలన హయత్ నగర్ లో యూటర్న్ ల సమస్య ప్రధానంగా మారిందని, హయత్ నగర్ నుండి వనస్థలిపురం వరకు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ వద్ద ఒక యూటర్న్ ఉంటే దాదాపు 3 కిలో మీటర్ల తర్వాత ఆటో నగర్ వద్ద ఒక యూటర్న్ ఉందన్నారు.రోడ్డుకు ఇరు వైపులా వందలాది కాలనీలు ఉండడంతో కాలనీ వాసులు చిన్న పని కోసం రోడ్డు ఎక్కిన దాదాపు మూడు 3కిమీ మేర ప్రయాణం చేయవలసి వస్తుందని, అంతే కాకుండా రోడ్డు నిర్మాణ పనుల విషయానికి వస్తే పనులు ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నా కానీ హయత్ నగర్ ఆర్టీసీ కాలనీ, అదేవిధంగా పలు చోట్ల రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కాకుండానే మధ్యలోనే నిలిపి వేయడం జరిగిందని అధికారులకు వారు వివరించారు..అనంతరం ఇట్టి సమస్యల పైన తగు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ అడిషనల్ ట్రాఫిక్ డిసిపి కి వారి కార్యాలయం లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా భాగ్యలత వద్ద ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ను కూడా ఏర్పాటు చేయాలని వారు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ట్రాఫిక్ డిసిపి శ్రీనివాస్ కుమార్, ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ రెడ్డి, జాతీయ రోడ్డు విస్తరణ అధికారులు, బీజేపీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ ,డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, నాయకులు గంగాని శ్రీను ,పలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలోని అధికారులు కనీసం ప్రోటోకాల్ పాటించకుండా ఒక పార్టీ కార్యకర్తల్లాగ వ్యవహరించడం సిగ్గుచేటు




**ఎల్కతుర్తి, నీలగిరి వార్త:**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో ప్రారంభించిన ఐకెపి వడ్ల కొనుగోలు సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లో స్థానిక పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ గారి ఫోటో పెట్ట కుండా వారికి నచ్చిన విధంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేసుకోవడం విడ్డూరంగా ఉంది, ఇట్టి సంఘటనను మండల భారతీయ జనతా పార్టీ పక్షాన మేము తీవ్రంగా ఖండిస్తున్నాము, ఇట్టి విషయం పైన సంబంధిత మండల అధికారులను అడిగితే మాకు తెలియదు అని కాకమ్మ కథలు చెప్పడం కొసమెరుపు, తక్షణమే అట్టి ఫ్లెక్సిని మార్చి స్థానిక పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఫోటో కూడా అందులో వచ్చే విదంగా ముద్రించాలని కోరుతున్నాము,, లేని యెడల మండలంలోని ఎపిఎం అఫీసు, మరియు స్థానిక అగికల్చర్ అఫీసు ముందు ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నాము, ఇప్పటికైనా కొంత మంది అదికారుల తీరు మార్చుకోకపోతే మేము పార్టీ జండా పట్టుకొని వారి ఆఫీసు ముందు నిరసన కార్యక్రమాలు చేయవలసి వస్తుంది అని హెచ్చరిస్తున్నాము,, ప్రభుత్వ అధికారులే ప్రోటోకాల్ పాటించకుండా వ్యవహరిస్తే ఇంకా మా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి, తక్షణమే అట్టి ఫ్లెక్సిని మార్చాలని కోరుతున్నాము,,

# రికార్డ్ కలెక్షన్ సాధించిన జహీరాబాద్ ఆర్టీసీ డిపో



**జహీరాబాద్ నీలగిరి వార్త 15:**
దసరా స్పెషల్ ఆపరేషన్ - 2024 లో భాగంగా రిటర్న్ జర్నీ ప్రయాణికుల కోసం జహీరాబాద్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులు, రెగ్యులర్ సర్వీసుల ద్వారా హైదరాబాద్- బీదర్ రూట్లలో 43 వేల 7 వందల 52 మంది ప్రయాణికులను సురక్షితంగా చేరవేసి డిపోకు రూ.31 లక్షల 92 వేల 2 వందల 49 రూపాయల ఆదాయం వచ్చిందని డిపో మేనేజర్ డీఎం.జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు.

# జహీరాబాద్ ఏరియా సీపీఎం కార్యదర్శిగా రామచందర్ ఎన్నిక



**జహీరాబాద్ నీలగిరి వార్త 15:**
జహీరాబాద్ ఏరియా సీపీఎం కార్యదర్శిగా బి.రామచందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గంలోని 5 మండలాల్లో ప్రజలు ఎదుర్కునే సమస్యలపై సమస్యల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కార్మికుల కోసం కర్షకులు కోసం నాటి నుంచి నేటి వరకు ఎర్రజెండాలే ప్రజల వైపు ఉండి కొట్లాడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కొట్లాడడమే సీపీఎం ఎజెండా అని అన్నారు.

# జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

**లింగంపల్లి గ్రామం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**






**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమం లో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి వేములవాడ మండల వెటర్నరీ డాక్టర్ అభిలాష్ కొనరావుపేట డాక్టర్ అంజిరెడ్డి అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## పి ఏ సి చైర్మన్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యుడు, రాష్ట్ర పద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ జన్మదిన సందర్భంగా కరీంనగర్ జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్, బోయినపల్లి వినోద్ కుమార్, ఎరగుడ్ల శ్రీనివాస్ తదితరులు తెలిపారు.

## యువకుడు అదృశ్యం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



శ్రీనివాస నగర్ కాలనీ నివాసుడైన వీర బత్తిని మధు సన్ ఆఫ్ అంబదాస్, 28 సంలు వయసు గల యువకుడు , ఆమెజాన్ డెలివరీ బాయ్ గా పనిచేస్తుంటాడు. నిన్న తేదీ 14.10.2014 నాడు ఉదయం 10:30 గంటలకు బాచుపల్లి లో డ్యూటీ ఉన్నదని చెప్పి ఇంటి నుండి వెళ్ళి, సాయంత్రం వరకు కూడా ఇంటికి తిరిగి రాలేకపోవడంతో తన భార్య అయిన వీరబత్తిని సమీనా అతని సహ ఉద్యోగులకు ఫోన్ చేసి తెలుసుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని తెలిపింది తన భర్త డ్యూటీకి వెళ్లలేదని తెలిసి తన మొబైల్ నెంబర్ కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చినదని తన భర్త కోసం చుట్టుప్రక్కల తన స్నేహితులకు బంధువులకు అడిగి తెలుసుకునగా ఎలాంటి ఆచూకీ లేకపోవడంతో పిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

## ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వంసం ఘటనలో అడ్డుకోబోయిన చికోటి ప్రవీణ్ పై దాడిని తీవ్రంగా పరిగణించిన కేంద్ర హోం శాఖ

నీలగిరి వార్త

14వ తారీకు సికింద్రాబాద్లోని ముత్యాలమ్మ ఆలయం పై దాడి ఘటనను ఖండించిన బిజెపి అగ్ర నాయకుడు డాక్టర్ చికోటి ప్రవీణ్ కుమార్ ను ఘటన స్థలానికి వెళ్తున్నప్పుడు చికోటి ప్రవీణ్ పై దాడి చేసి చొక్కా చింపిన ఘటనలను, వరుసగా హిందూ దేవుళ్ళ పై ఆలయాలపై జరుగుతున్న దాడులను కేంద్ర హోంశాఖ అమిత్ షా నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని నివేదిక కోరడం జరిగింది. ఈ సంఘటనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్రంగా పరిగణించడం జరిగింది. పలు హిందూ సంఘాలు పలు హిందూ నాయకులు కూడా చికోటి ప్రవీణ్ పై దాడిని తీవ్రంగా పరిగణించడం జరిగింది.

## అంగన్ వాడీ కేంద్రాలను పర్యవేక్షణలు చేయాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

సూపర్వైజర్ లు, సి.డి.పి.ఒ. లు అంగన్ వాడీ కేంద్రాలను పర్యవేక్షణలు చేయాలని, అంగన్ వాడీ కేంద్రాల పిల్లల హాజరు శాతం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున సదాశివనగర్ మండలం ఆడ్లూర్ ఎల్లారెడ్డి లోని ఆంగన్ వాడీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించి, కేంద్రంలోని ప్రతీ ఒక్క పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా అంగన్ వాడీ టీచర్, సూపర్వైజర్ లు పర్యవేక్షణ చేయాలని అన్నారు. విద్యార్థుల బరువు, ఎత్తులను కలెక్టర్ పరిశీలించారు. తక్కువ బరువు గల విద్యార్థులను గుర్తించి పౌష్టికాహారం అందించాలని తెలిపారు. కేంద్రంలోని పిల్లలకు ఆట,పాటలను నేర్పించాలని, మంచి విద్యాబుద్ధులు నేర్పించాలని తెలిపారు. కేంద్రాలలో పిల్లలు తప్పని సరిగా హాజరయ్యే విధంగా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం కేంద్రంలోని పిల్లలకు, బాలింతలు, గర్భిణీలకు అందిస్తున్న భోజనం లను కలెక్టర్ వంట గది లో పరిశీలించారు. భోజనానికి ముందు విద్యార్థులు వారి చేతులను కడిగే పద్ధతులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శి కి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఇఓ చందర్, సూపర్వైజర్, సి.డి.పి.ఒ. తదితరులు పాల్గొన్నారు.

## ప్రో కబడ్డీ క్రీడాకారులకు ఉప్పల ఫౌండేషన్ చేయూత





ఎల్బీనగర్ నీలగిరి వార్త( అక్టోబర్ 15):

అండర్ 14 ప్రో కబడ్డీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యూనిఫాం, షూస్ లను మంగళవారం ఏసిపి నరేష్ రెడ్డి తో కలిసి టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ క్రీడాకారులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీయాలని ఆయన అన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించి సమాజానికి, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుక రావాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాలా కృషి చేస్తుంది అని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి జాతీయ స్థాయికి ఎంపిక కావడం అభినందనీయం అని ఆయన అన్నారు. అనంతరం క్రీడాకారులను ఉప్పల శ్రీనివాస్ గుప్త అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కోచ్ శంకర్, మమత, వెంకటేష్, రవి కుమార్ జయప్రద ,మాధవి, విమల తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుంది

- ఎఫ్ టిసిసిఐ ప్రతినిధులతో మధుయాష్కీగౌడ్
- గ్రీన్ ఎనర్జీ వినియోగంలో సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ మంత్రితో సమావేశం ఏర్పాటు చేయిస్తానని హామీ



ఎల్బీనగర్ నీలగిరి వార్త (అక్టోబర్15):

గ్రీన్ ఎనర్జీ కొనుగోలు విషయంలో ఇండస్ట్రీలకు ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ( ఎఫ్టీసిసిఐ) ప్రతినిధుల ఆహ్వానం మేరకు మధుయాష్కీ మంగళవారం వారి కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎఫ్ టిసిసిఐ ప్రతినిధులు మాట్లాడుతూ.. సోలార్, విండ్ పవర్ లాంటి గ్రీన్ ఎనర్జీని తమ ఇండస్ట్రీలకు వినియోగించుకునే విషయంలో ఎదురవుతున్న అవాంతరాలను తొలగించేలా చూడాలన్నారు. రూఫ్ టాప్ లపై ఒక మెగావాట్ మాత్రమే విద్యుత్ ఉత్పత్తి పరిమితిని ఎత్తివేసేలా చూడాలన్నారు. గ్రీన్ ఎనర్జీ కొనుగోలు చేసే తమకు ప్రభుత్వం తగిన రాయితీలు ఇవ్వాలని కోరారు. ఆయా విషయాలపై విద్యుత్ శాఖ మంత్రివర్యులు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి దృష్టి తీసుకు వెళ్తానని, వారితో ఇండస్ట్రియలిస్టులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయిస్తానని మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు అనేక రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తుందని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎఫ్ టిసిసిఐ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అర్.రవికుమార్, మాజీ అధ్యక్షులు మీలా జయదేవ్, అనిల్ అగర్వాల్, ఎనర్జీ కమిటీ చైర్మన్ వినోద్ అగర్వాల్, సీనియర్ డైరెక్టర్ సుజాత పాల్గొన్నారు.

## వారాస్ చెస్ ఫెస్టివల్-2024ను ప్రారంభించిన మధుయాష్కీ గౌడ్





ఎల్బీనగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 15):

చెస్ క్రీడకు మంచి ఆదరణ పెరుగుతుందని, తెలంగాణ నుంచి కూడా క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తుండడం గొప్ప విషయమని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కీ గౌడ్ పేర్కొన్నారు. నగరంలోని బిర్లా ప్లాంటోరియం కాన్ఫరెన్స్ హాల్లో నేటి నుంచి ఈనెల 20 వరకు మరియు నవంబర్ 2-4 వరకు జరుగనున్న "వారాస్ ఫస్ట్ ఇంటర్నేషనల్ ఫైడ్ రేటింగ్ చెస్ ఫెస్టివల్ -2024" ను మధుయాష్కీ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. చెస్ ఫెస్టివల్ నిర్వహిస్తున్న వారస్ చెస్ అకాడమీ నిర్వాహకుడు రాఘవ్ శ్రీవత్సవ్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ దేశాల నుంచి చెస్ ఫెస్టివల్ కు క్రీడాకారులు హాజరు కావడం మంచి పరిణామమన్నారు. చెస్ ఆడడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత మరింత మెరుగవుతుందన్నారు. చెస్ క్రీడా వైపు విద్యార్థులను తమ తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. చెస్ ఫెస్టివల్ లో మంచి ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులు స్థానాన్ని నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి , బిర్లా ప్లాంటోరియం సెక్రటరీ శ్యాం కొటారి, అడ్మిన్ గీత, చెస్ ఫెస్టివల్ ఆర్బిటర్ ప్రమోద్ రాజ్ మోరే , శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

## పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి వెంటనే కేటీఆర్‌కు క్షమాపణ చెప్పాలి: బిఆర్ఎస్ సీనియర్ నాయకులు

### పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు టైగర్ భూమోల కృష్ణయ్య

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



వికారాబాద్ ధమగుండం అటవీ ప్రాంతం లో నేవీ రాడార్ శంఖు స్థాపన కార్యక్రం సందర్భంగా మాజీ మంత్రి, బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై దేశ ద్రోహి అని అనుచిత వ్యాఖ్యలు చేసిన పర్గి ఎంఎల్‌ఏ రమ్మోహన్ రెడ్డి వెంటనే కే టి ఆర్‌కి క్షమాపణ చెప్పాలని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బిఆర్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు టైగర్ భూమోల్ల. కృష్ణయ్య.

కనీసం ఈ ప్రాంత ప్రజల, ప్రజాభిప్రాయాన్ని లెక్క చేయకుండా, పర్యావరణాన్ని కాపడకుండ, ప్రతిపక్ష పార్టీల (బిఆర్ఎస్ )నాయకుల్ని, ప్రజాసంఘాల నాయకుల్ని, అర్ధరాత్రి నుండే గృహ నిర్భందం చేస్తూ, అక్రమ అరెస్టులు చేస్తు, నిర్భాధాలను కొనసాగిస్తూ, భారి బందోబస్తు, మధ్య నేవీ రాడార్ కేంద్రాన్ని కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, రాష్ట్ర ముఖ్య మంత్రి రెవంత్ రెడ్డి గార్లు భూమి పూజ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు? పచ్చని వికారాబాద్ ప్రాంతాన్ని కాపాడాలని, ఇక్కడ ఉన్న పర్యావరణాన్ని, కాపాడాలని, లక్షలాది చెట్లను నరకడం, పర్యావరణానీ కే ముప్పు వాటిల్లే విదంగా వ్యవహరించడం, నిత్యం చల్లగా, సెకండ్ ఊటీగా, పిలువబడే ఈ ప్రాంతాన్ని , ఎడారిగా మారుస్తారా? అని ప్రశ్నించారు . వందలాది పక్షీ జాతులను కాపాడాలని కోరడం, రాడార్ చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు ఏలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా చర్యలు చేపట్టాలని కోరాడం తప్పా? అని ప్రశ్నించారు. ఈ దేశం లో ఉండే ప్రతి ఒక్కరికి దేశ భక్తి ఉన్నదనీ, రాడార్ కేంద్రానికి సపోర్ట్ చేస్తేనే దేశా భక్తీ ఉన్నట్టా ? లేకుంటే లేనట్టా? అని కృష్ణయ్య ప్రశ్నించారు? వికారాబాద్ జిల్లాలో గెలిసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే లు, వికారాబాద్ జిల్లా అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి దగ్గరి నుండి నిధులు తెచ్చి, వెనుకపడ్డ వికారాబాద్ జిల్లాను అభివృద్ధి చేయాలని, ప్రగతిపథంలో నడుపాలని, కోర్యారు. కేంద్రం మెప్పు పొందాడానికే సీఎం, రేవంత్ రెడ్డి , ఈ ప్రాంతాన్ని పనంగా పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాడార్ కేంద్రం వల్ల పర్యావరణానికి, పక్షులకు, అడవికి, చెట్లకు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు ఏలాంటి నష్టం లేదని అభద్దలు ప్రచారం చేయడం సిగ్గుచేటని, విమర్శించారు. రాడార్ కేంద్రం వల్ల, ప్రజలకు ,ఎలాంటి నష్టం లేదని ,పర్యావరణానికి ఎలాంటి నష్టం లేదని, పక్షులకు ఎలాంటి నష్టం లేదని రుజువైతే, అందరికీ సంతోషమేనని, లేదంటే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తప్పక బుద్ధి చెప్తారని, హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , చేపడుతున్న ప్రజా వ్యతిరేక పాలనను, ప్రజలు అతి తక్కువ సమయంలో నే అర్ధం చేసుకోన్నారని కృష్ణయ్య గుర్తు చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను, 420 హామీలను, అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పర్గీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే రామ్మోహన్ రెడ్డి ని ఎక్కడబడితే అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.

## టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన గౌడ్ సంఘాల ప్రతినిధులు



ఎల్బీనగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 15):

గౌడ సంఘాల ప్రతినిధులు మంగళవారం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంటు సభ్యులు మధుయాష్కి గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కుల గణన చేపడుతున్నందుకు, అందులో మధుయాష్కి గౌడ్ చురుకైన పాత్ర పోషిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ , జికెవిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సూగూరి దుర్గయ్య గౌడ్, టీపిసిసి రాష్ట్ర కార్యదర్శి బండి సుధాకర్ గౌడ్ తదితరులున్నారు.

## మిడ్ మనేర్‌లో గుర్తుతెలియని వివాహిత శవం లభ్యం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రూరల్ ఆరేపల్లి మిడ్ మనెర్ వద్ద గుర్తుతెలియని 25 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉన్నటువంటి వివాహిత అయినటువంటి ఆడ మనిషి యొక్క శవం ఆరేపల్లి పరిధిలోని మిడ్ మానేరు బ్యాక్ వాటర్ లో కనుగొనడం వలన పోలీసు వారు కేసు నమోదు చేసి వివరాల కోసం ప్రయత్నించడం జరుగుతున్నది ఆ వ్యక్తి కళ్ళజోడు పెట్టుకుని ఉన్నది డార్క్ బ్లూ మరియు రెడ్ కలర్ పంజాబీ డ్రెస్ వేసుకొని ఉన్నది కావున ఎవరైనా ఇట్టి గుర్తుతెలియని శవం యొక్క వివరాలు తెలిస్తే వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ నందు తెలపగలరు.

## 33వ వార్డులో పరిసరాలు పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని 33వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ పరిశీలించారు. కాలనీ వాసులు డ్రైనేజ్ సమస్య నీటి సమస్య ఉంది అని తెలియజేయడంతో వెంటనే స్పందించి దగ్గరుండి డ్రైనేజ్ క్లీనింగ్, చెత్త, క్లీన్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్, ఎస్సై, పర్వేజ్, జవాన్ రాజేందర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న పిఎసి చైర్మన్ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామివారిని సోమవారం పిఎస్సి చైర్మన్ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు ముందుగా ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు వారి వెంట ఆలయ ఇన్స్పెక్టర్ రాజేందర్ గొట్టం గిరి ప్రోటోకాల్ ఇంచార్జ్ సింహచారిఉన్నారు.

# డిగ్రీ కళాశాలల నిరవధిక బంద్




దేవరకొండ నీలగిరి వార్త

గత మూడేళ్ల నుండి ప్రభుత్వం డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకపోవడంతో నిరసనగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ,పీజీ కళాశాలలు సోమవారం నుంచి నిరవధిక బంద్ చేపట్టారు.దసరా సెలవుల అనంతరం సోమవారం తరగతులు ప్రారంభించాల్సి ఉండగా కళాశాలల యాజమాన్యాలు తెలంగాణ వ్యాప్తంగా నిరవధిక బంద్ చేయాలని నిర్ణయించగా జిల్లాలో అన్ని కళాశాలలు బంద్ పాటించాయి.రెండవ రోజు మంగళవారం దేవరకొండ పట్టణంలోని భవిత డిగ్రీ కళాశాల ఎదుట యాజమాన్యం,అధ్యాపక బృందం నిరసన నిర్వహించారు.ఈ సందర్భంగా భవిత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గత మూడేళ్లుగా ప్రభుత్వం రీయింబర్స్మెంట్ లు విడుదల చేయకపోవడంతో అష్ట కష్టాలు పడుతున్నామని పేర్కొన్నారు. కళాశాల భవనాల అద్దెలు, కరెంటు బిల్లులు,అధ్యాపకులకు జీతాలు చెల్లించలేక నానా అవస్థలు ఎదుర్కొంటున్నామని తెలిపారు.దీనివల్ల కళాశాలల నిర్వహణ కష్టతరమైనదని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలల మనుగడ కొనసాగించాలంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్,డైరెక్టర్లు పల్స మల్లేష్ గౌడ్,జెల్ల వెంకట్ గౌడ్,రాంబాబు అధ్యాపకులు,బెజవాడ శంకర్ గౌడ్,విజయ్ కుమార్,రాజశేఖర్, రమేష్,శివరామకృష్ణ,సుస్మిత, నిరోషా,తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ఆర్టిసి డిపో దసరా సర్వీసులో రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానం

**కేకు కోసి ఉద్యోగస్తులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్టీసీ డిఎం తల్లాడ రమేష్ బాబు**





దేవరకొండ నీలగిరి వార్త

దసరా తర్వాత మొదలైన ప్రయాణికుల ప్రయాణం ఈనెల 14 న దసరా పండుగ తిరుగు ప్రయాణంలో నడిపిన బస్సుల ద్వారా ఒక్కరోజే దేవరకొండ డిపో 47.83 లక్షల రూపాయలు ఆర్జించి, ఓ ఆర్ లో 162.42 తో రాష్ట్రంలోనే మొదటి స్థానం సంపాదించడం జరిగింది. డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తంగా 45 వేల 533 కిలోమీటర్లు నడిపి 54 వేల 965 మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు క్షేమంగా చేరవేయడం జరిగింది. ఇందులో 35 వేల 695 మంది మహిళా ప్రయాణికులు ఉన్నారు. మంగళవారం డిపోలో ఉద్యోగస్తులతో కలిసి కేకు కోసి స్వీట్ పంచి సంబరాలు నిర్వహించారు ఇదంతా మా ఉద్యోగస్తుల క్రమశిక్షణ వలన మరియు ప్రయాణికుల ఆదరణ వలన సాధించడం జరిగింది. ఇలాగే ప్రయాణికులు ఆదరించాలని కోరుతున్నాము.

# బెల్ట్ షాపులపై పోలీసుల దాడులను అరికట్టాలి

**బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి**



నాంపల్లి నీలగిరి వార్త ఆక్టో బర్ 15:

బెల్ట్ షాపులపై పోలీసులు నిర్వహిస్తున్న దాడులను తీవ్రంగా ఖండిస్తు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పక్క మండలంలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడుస్తున్నాయన్నారు. ముఖ్యంగా నాంపల్లి మండలంలోని పోలీసులు జరిపే దాడులలో వికలాంగులు, వితంతువులు ఇళ్లలో ఇంటి మీద నుంచి దూకి దాడులు చేయడం ఇష్టం వచ్చిన రీతిలో తిట్టడం, తన్నడం ,కొట్టడం పోలీసులను ప్రశ్నించారు. అదేవిధంగా బెల్ట్ షాపు ల్లో పట్టుబడిన వ్యక్తుల దగ్గర సెల్ ఫోన్ లాక్కోవడం ఒక ఎస్సై కి అధికారం ఎవరిచ్చారని మండిపడ్డారు. ఇండ్లలో చొరబడి ఒక సీసా మందు బాటిల్ ఉంటే దానికి మరికొన్ని మందు బాటిల్ కలిపి కేసు బుక్ చేస్తానని బెదిరించడం, అసభ్యకరంగా మాట్లాడడం సమంజసం కాదన్నారు. నాంపల్లి ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలని లేదంటే నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి నరసింహ బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, గిరి బాబు బొంతూ వెంకటయ్య మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగే ఆందోళనను జయప్రదం చేయాలి

**సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న అధిక ధరలకు వ్యతిరేకంగా అక్టోబర్ 17 నుండి 28 వరకు జరిగే దేశవ్యాప్త ఆందోళన జయప్రదం చేయాలని సిపిఐ(ఎం ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఐ(ఎం ) సూర్యాపేట జిల్లా కార్యదర్శి వర్గం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. పెరిగిన ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ ఆహార సంస్థలో మొలుగుతున్న బియ్యం, గోధుమలు తదితర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. బ్లాక్ మార్కెట్ లో నిలువ ఉంచిన నిత్యవసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతోపేద, మధ్యతరగతి కలగకుండా చూడాలన్నారు. మూసి కాలువపై నివాసముంటున్న పేదలకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసి వారికి ఇల్లు నిర్మించిన తర్వాత పేదల ఇండ్లను కూల్చివేయాలని సూచించారు. రైతు బంధు, రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ(ఎం ) నిరంతరం కష్టజీవుల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. సిపిఐ (ఎం ) పార్టీ గ్రామస్థాయి నుండి, ఆల్ ఇండియా స్థాయి వరకు మహాసభలు నిర్వహిస్తున్నామని, మహాసభల విజయవంతం కై ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. సిపిఐ(ఎం ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సి పి ఐ (ఎం ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నగరపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ జూనియర్ డిగ్రీ కళాశాల నిరవధిక బంద్

**రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దేవరకొండ కొండమల్లేపల్లి ప్రైవేట్ కళాశాలల యజమాన్యం బంద్ పిలుపు**

**ఈనెల 14 నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కొనసాగుతున్న బంద్**

**16న ధర్నా రాస్తారోకో బంద్ పిలుపు**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ కొండమల్లేపల్లి ప్రైవేట్ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల నిరవధిక బందు చేపట్టనున్నట్లు ప్రైవేటు జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలల యజమాన్యాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ 2008 సంవత్సరం నుండి అన్ని ప్రైవేటు జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలు రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చే ఆర్ టి ఎఫ్ తో నడుస్తున్నావని వారు తెలిపారు. దీంతో రాష్ట్రంలోని కొంతమంది నిరుద్యోగులు సొంత కళాశాలలు స్థాపించుకొని వారే అధ్యాపకులుగా ఉండి కొన్ని వేల మంది నిరుద్యోగులకు జీవనోపాధి కల్పిస్తూ తక్కువ ఆ టీఎఫ్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని పేర్కొన్నారు కానీ గత మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వం ఆర్.టి.ఎఫ్ బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలల యజమాన్యం సిబ్బందికి నెల సరి జీతాలు ఇవ్వలేక అద్దభవనముల కిరాయి కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు అని పేర్కొన్నారు రా తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థులు అధ్యాపకులు కళాశాల యజమాన్యం వారు కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. అయినా నేడు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఎం టి ఎఫ్ కళాశాలలకు ఆర్ టి ఎఫ్ ను సకాలంలో చెల్లించకపోవడంతో విద్యార్థులు కానీ కళాశాలల యజమాన్యం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు కనీసం కళాశాలలో రోజువారి నిర్వహణ కూడా కష్టంగా ఉందని దీనికి నిరసనగా ఈనెల 14 నుండి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కళాశాలలో నిరవధికంగా బంద్ పాటిస్తూ అందులో భాగంగా 16న బుధవారం దేవరకొండ కొండమల్లేపల్లి ప్రైవేటు కళాశాల యజమాన్యం బంధు ప్రకటిస్తూ రాస్తారోకో ధర్నాను ప్రకటించినది దీనికి అన్ని విద్యార్థిసంఘాల మద్దతు ప్రకటించాలని కోరనైనది ఇట్టి విషయాన్ని దేవరకొండ కొండమల్లేపల్లి కళాశాలలో యజమాన్యం తీసుకోవడం జరిగిందని దేవరకొండ కొండమల్లేపల్లి ప్రైవేట్ జూనియర్ డిగ్రీ కళాశాల అసోసియేషన్ పేరుకుంది.

# అత్యోదయ లక్ష్యమే బిజెపి మూల సిద్ధాంతం

**నేతల వెంకటేష్ యాదవ్ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

**పట్టణ ప్రధాన కార్యదర్శి జాల్ద భాస్కర్**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణం స్థానిక విష్ణు కాంప్లెక్స్ లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతల వెంకటేష్ యాదవ్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్ పాల్గొని షాప్ టు షాప్ తిరుగుతూ బిజెపి సభ్యత్వాలను చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుంది అని గత 10 సంవత్సరాలలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి దీనికి నిదర్శమని బిజెపి మూల సిద్ధాంతమే చిట్టచివరి పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరువ అయ్యే అత్యుదయ సిద్ధాంతం అని ఈ దేశానికి మూలాధారమైన సనాతన ధర్మ రక్షణకు బిజెపి కాబట్టి అయోధ్యలో రామ్ మందిరం ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసుకునేల చేసింది అన, ప్రతి కేంద్ర ప్రభుత్వ పథకం లోను మధ్యతరగతి పేదలకు పెద్దపీట వేసిన విషయం ప్రజలందరికీ స్పష్టంగా పదేళ్లలో అర్థం అవుతుందని దేశ అభివృద్ధి కోసం పాటుపడే భారతీయ జనతా పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాలని కార్యకర్తలు అందరూ కూడా పార్టీ కోసం కష్టపడి పని చేయాలని సూచించారు.

# జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలల బంద్ మద్దతు ప్రకటించిన విద్యార్థుల రాజకీయ పార్టీ



దేవరకొండ నీలగిరి వార్త

జూనియర్ మరియు డిగ్రీ కళాశాల బంద్ పిలుపుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కేతావత్ బాబురామ్ నాయక్ ప్రకటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి అన్ని ప్రైవేట్ జూనియర్ డిగ్రీ కళాశాల మరియు పారామెడికల్ కళాశాలలకు రావలసిన ఆర్టీఎఫ్ బకాయి నిధులు ప్రభుత్వం నుండి రాకపోవడంతో కళాశాలలు నడపటం చాలా కష్టంగా ఉన్న కారణంగా కళాశాల మరియు కళాశాల బృందం యజమాన్యం కలిసి రేపు బందుకు పిలుపునియ్యడం జరుగుతుంది ఈ బందు కు సంపూర్ణ మద్దతుగా విద్యార్థుల రాజకీయ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరుగుతుంది ఎందుకంటే కళాశాలలకు ఆర్టీఏపు రాకపోతే కళాశాలలతో పాటు పిల్లల భవిష్యత్తు కూడా ఇబ్బందికరంగా మారుతుంది అందుకనే రేపు అన్ని కళాశాలలో ప్రైవేటు జూనియర్ డిగ్రీ కళాశాలలో సంపూర్ణంగా విద్యార్థుల రాజకీయ పార్టీ బందు పిలుపు తో పాటు రాస్తారోకో కూడా జరుగుతుంది కావున ఇట్టి సమావేశానికి అన్ని కళాశాల యజమాలు సహకరించాలని కోరుతున్నాను.

# మనిషికి భూలోకం శాశ్వతం కాదు.. పరలోకమే శాశ్వతం



**భూలోకంలో చేసిన ప్రతి పనికి పరలోకంలో అల్లాకు జవాబు చెప్పాల్సి ఉంటుంది**

**ఘనంగా సీరతున్ నబి జల్సా**

**అతిథులకు యువకులు భారీ ర్యాలీతో స్వాగతం**

దేవరకొండ నీలగిరి వార్త

ప్రస్తుత తరుణంలో మనిషి స్వార్థపూరితమైన నా,నేను, నాకు అనేటువంటి జీవితం కొనసాగిస్తున్నాడని,భూలోకం మనిషికి శాశ్వతం కాదని పరలోకం శాశ్వతమని,భూలోకంలో చేసిన ప్రతి పనికి పరలోకంలో అల్లాకు జవాబు చెప్పాల్సి ఉంటుందని హజ్రత్ మౌలానా సయ్యద్ ఎహేసానోద్దీన్, హజరత్ మౌలానా అమిరుల్లా ఖాన్ అన్నారు. దేవరకొండ పట్టణంలో నిర్వహించిన 34వ సిరతున్ నబి జల్సా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వీరితోపాటు హజ్రత్ మౌలానా అతీఖ్ అహ్మద్, హజ్రత్ మౌలానా అక్బర్,హజ్రత్ మౌలానా అబ్దుల్ ఖవి, ముఫ్తి మహ్మద్ జావిద్ హుస్సేన్ ఖాస్మి, మౌలానా హఫీజ్ ఎఫ్తేఖార్,జనాబ్ ఆజీజ్ నాతే షరీఫ్ ముఖ్య అతిథులుగా పాల్గొని వారి అమూల్యమైన ప్రసంగాన్ని వినిపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సమాజాన్ని అనేక చెడులు రుగ్మతలు పట్టిపీడిస్తున్నాయని, వీటిని నిర్మూలించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా దైవ విశ్వాసులపై ఈ బాధ్యత మరింత ఎక్కువగా ఉందన్నారు. చావు పుట్టుకల మధ్యన ఉన్న జీవితం ఒక పరీక్షలు వంటిదని దీనిపైనే సాఫల్య వైఫల్యాలు ఆధారపడి ఉంటాయని అన్నారు.

అనంతరం అతిథులకు శాలువాలతో సత్కరించి వారి దువా ను పొందారు. ఈ జల్సాలో మహిళలు, యువకులు, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ జల్సా కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కమిటీ అధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ రహత్ అలీ,ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్, గౌరవ అధ్యక్షులు మహ్మద్ షబ్బీర్ అహ్మద్, ఇలియాస్ పటేల్, ఖాజా మోహినొద్దీన్, ఈద్ కమిటీ సభ్యులు, ముస్లిం యువత,తదితరులు పాల్గొన్నారు.



# పత్తి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**సిపిఐ కొండమల్లేపల్లి కార్యదర్శి గుమ్మికొండ వెంకటేశ్వర్ రెడ్డి**




నీలగిరి వార్త, కొండమల్లెపల్లీ:

రైతులు పండించిన పత్తి పంటని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయు టకు ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను (సి సి ఐ) ఏర్పాటు చేయాలని సీపీఐ కొండమల్లేపల్లి మండల కార్యదర్శి గుమ్మికొండ వెంక టేశ్వర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వం ను కొరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వింటాలు పత్తికి ప్రభుత్వం రూ.7521 మద్దతు ధర ఇస్తుండగా సీసీఐ కేంద్రాలు మండలం లో ఏర్పాటు కాకపోవడంతో రైతులు దిక్కుతోచక దళారులకు క్వింటాలకు పత్తిని కేవలం రూ 4500 నుంచి 5000 కు అమ్ముకొని అప్పుల పాలవుతున్నారని అన్నారు. ఈ సంవత్సరం భారీ వర్షాల కారణంగా ఆరుగాలం కష్టపడి పండించి చేతికి వచ్చిన కొద్దిపాటి పంటను కూడా అమ్ముకునే సదుపాయం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఎకరా కు రైతులు పెట్టుబడి రూ 30 వేల నుంచి 40 వేలవరకు పెట్టుబడి పెట్టి పత్తిని పండించగా ప్రతి సంవత్సరం సీసీఐ కొనుగోలు కేంద్రాలు సరైన సమయంలో ఏర్పాటు చేయకపోవడం వలన రైతులు అప్పుల ఊబిలో కూరుకపోతుకున్నారని అన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పురుగుమందుల ధరలు నాలుగు రెట్లు పెరిగాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులు నష్ట పోకముందే పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## నేడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేశాయి బీడీ కంపెనీ ముందు ధర్నా



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

దేశాయి బీడీ కంపెనీ యాజమాన్యం కార్మికుల నుండి సంవత్సరానికి 20 కోట్ల రూపాయలను వసూలు చేస్తున్నందుకు నిరసనగా మన కష్టం మనకు కావాలని 16వ తేదీ నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేశాయి బీడీ కంపెనీ ముందు జరిగే ధర్నాకు బీడీ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఇప్పటికే కంపెనీ యాజమాన్యం ఎన్నడు లేని విధంగా జిల్లాలో 20 జీబులు వేసుకొని అన్ని కారానాలు తిరుగుతూ కార్మికుల నుండి వసూలు చేసిన 20 కోట్ల రూపాయలు తిరిగి ఇవ్వాల్సి వస్తుందని ధర్నా కార్యక్రమానికి పోవద్దు అని కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కాబట్టి కార్మికులు ఇవన్నీ పక్కకు పెట్టి మన నుండి వసూలు చేసిన 20 కోట్ల రూపాయల దోపిడిని అరికట్టడానికి జరిగే ధర్నాను జయప్రదం చేయాలి . జిల్లాలో ఉన్న ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరూ 16 నాడు సిరిసిల్లా రోడ్ లోని దేశాయి బీడీ కంపెనీ ముందు ఉదయం 11 గంటలకు జరిగే ఈ ధర్నాకు హాజరై కార్మికుల పక్షాన నిలవాలని కే. చంద్రశేఖర్ సిఐటియు బీడీ సిగార్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోరారు.

## మూడు అక్రమ ఇసుక వాహనాల పట్టివేత



నీలగిరి వార్త

ఎడపల్లి మండలం మీదుగా సోమవారం ఎలాంటి అనుమతులు లేకుండా బోధన్ నుండి నిజామాబాద్ వైపు ఇసుకను తరలిస్తుర‌న్న సమాచారం మేరకు హున్సా గ్రామానికి చెందిన రెండు ఇసుక ట్రాక్టర్లను, బోధన్ కు చెందిన ఒక టిప్పర్ను పట్టుకొన్నట్లు ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు. బోధన్ తహసీల్దార్ సమాచారం మేరకు ఎలాంటి పత్రాలు లేని మూడు ఇసుక వాహనాలను పట్టుకోవడం జరిగిందని, అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పండించిన పంటను రైతు దళారు చేతుల్లో పెట్టొద్దు

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన తాసిల్దార్ కూరపాటి అనంతరాజు



నీలగిరి వార్త:

రైతులు పండించిన పంటలను దళారుల చేతుల్లో పెట్టి మోసపోవద్దని తాసిల్దార్ కూరపాటి అనంతరాజు రైతులకు తెలిపారు. సోమవారం మండల పరిధిలో మండల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం పండించి పంట చేతికి రాబోయే సరికి దళారుల నమ్మి మోసపోతా ఉంటాం .వాడు నిర్ణయించిన ధరకే అమ్ముకొని నష్టపోతుంటాం. కాబట్టి అలాంటి దళారులను నమ్మి మోసపోకూడదని తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం 2024 25 ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతుల పండించిన పంటల్లో కామన్ గ్రేడ్ దొడ్డు రకం వరి ధాన్యాన్ని 2300 ,సన్న రకం వరి ధాన్యం 2320 రూపాయల మద్దతు ధర కల్పించి రైతులకు కింటాకి 500 రూపాయలు లాభం పొందే విధంగా ఈ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు మంచి చేసిందన్నారు .రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చేటప్పుడు తాలు, మట్టి, రాళ్లు ,ముఖ్యపోయిన వడ్లను కేంద్రాల వద్దకు తీసుకురావద్దని, మేలు రకమైన వరి ధాన్యాన్ని మాత్రమే తీసుకొచ్చి తమ పంటలకు గిట్టుబాటు ధరలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారి పల్లెల నాగయ్య, సొసైటీ సీఈఓ శ్రీనివాసరావు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, ఐకెపి ఎపిఎం తిరుమలరావు, సీసీలు నరేందర్ రెడ్డి ,గుండెపోగు భాస్కర్, అనురాధ వివోఏలు పుష్ప ఎస్.కె రెజోనా, ఎస్ కే జరీనా ,ముత్త మాల రాజు, రైతులు మల్లె వెంకటేశ్వర్లు, ఎండపల్లి శ్రీనివాసరావు, మజీద్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించింది

### బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు



దేవరకొండ నీలగిరి వార్త

-గురుకుల భవనాలకు అద్దె చెల్లిస్తలేరు. కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇస్తలేరు. కనీసం అన్నం పెట్టలేని స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారింది.

-చదువు పక్కనపెట్టి విద్యార్థులు, కాలేజీ యాజమాన్యాలు రోడ్లపై ధర్నాలు చేసే దుస్థితి తెచ్చారు.

-రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పీజీ ప్రైవేట్ కాలేజీలను నిరవధికంగా మూసివేయటంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు.

-ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు చెల్లించకుండా పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారు.

-మూసీ కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేసే కాంగ్రెస్ సర్కార్ దగ్గర అద్దె, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఇవ్వటానికి పైసలు లేవా?

-రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేదు, ముఖ్యమంత్రికి విద్యారంగంలో సమస్యలను తెలుసుకునే ఓపిక లేదు.

-రాష్ట్రంలో విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాల్సిందిపోయి. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపించే పనిలోనే ముఖ్యమంత్రి బిజీగా ఉన్నాడు.

-లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటమాడుతోంది.

-ఢిల్లీకి మూటలు పంపించటంపై ఉన్న శ్రద్ధ.. విద్యార్థులకు మేలు చేయటంలో లేదా?

-కాలేజీలు నిరవధికంగా బంద్ చేస్తామని హెచ్చరించినా, సర్కారుకు చీమ కుట్టినట్లైనా లేదా?

-వెంటనే రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు చెల్లించాలి.

-విద్యార్థులకు అన్యాయం చేస్తామంటే బీఆర్ఎస్వీ సహించదు.

ఈ సమావేశంలో బిఆర్ ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ,పొట్ల మధు,మైనంపల్లి ప్రవీణ్,%ాఖ% జమీర్ బాబా,వెంకటేష్,కొండల్,తదితరులు ఉన్నారు.

## బి ఎన్ ఆర్ కాలనీ దుర్గామాత శోభాయాత్ర

### మండపం వద్ద అమ్మవారి నవరాత్రుల చీరలు వేలం పాట

### కలశం లడ్డు నగలు సైతం వేలంపాట

### భారీగా హాజరైన భక్తులు భజనలు కోలాటాలతో శోభాయాత్ర

### అమ్మవారిని పురవీధుల గుండా శోభాయాత్ర

### నిర్వహించిన బి ఎన్ ఆర్ కాలనీ కమిటీ సభ్యులు





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని బిఎన్ఆర్ కాలనీలో ప్రతిష్ఠించినటువంటి దుర్గామాత శోభయాత్ర మంగళవారం మహిళలు భక్తులు కమిటీ సభ్యులు పుర ప్రముఖులు తో అంగరంగ వైభవంగా శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి తొమ్మిది రోజులు పూజలు నిర్వహించి అమ్మవారి చీరల వేలం పాట నిర్వహించారు. లడ్డూతో పాటు కలశం నగలను సైతం వేలంపాట ద్వారా భక్తులకు అందించారు. అనంతరం అమ్మవారిని అంగరంగ వైభవంగా మహిళల నృత్యాలు కోలాటాలు భజనలుతో పట్టణ పురవీధుల గుండా శోబయాత్రను నిర్వహించినట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఎన్నార్ కాలనీ గణపతి నవరాత్రులలో పాటు దుర్గామాత శరన్నవరాత్రులు కూడా భక్తుల సహకారంతో దాతల ప్రోత్సాహంతో అత్యద్భుతంగా నిర్వహించి శోభాయాత్ర నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన కమిటీ సభ్యులతో పాటు ఈ కార్యక్రమంలో బిఎన్ఆర్ కాలనీ వార్డ్ కౌన్సిలర్ తాళ్ల శ్రీధర్ గౌడ్, పానుగంటి శ్రీను, గార్లపాటి గోపి, గోవిందు సత్యం, అరుణ్ ,శ్రీకాంత్, సన్నీ, బన్నీ, సాయి, కమిటీ పూర్తిస్థాయి సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపాలిటీకి వచ్చే డిసెంబర్లోగా మిషన్ భగీరథ నీళ్ళు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

వచ్చే డిసెంబర్ నాటికి మిషన్ భగీరథ నీటిని కామారెడ్డి మున్సిపల్, 215 ఆవాసాలకు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున సదాశివనగర్ మండలం దగ్గి గ్రామం వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు ఆగిపోయిన ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 195 కోట్లతో మంజూరైన మిషన్ భగీరథ పైప్ లైన్ పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. సదాశివనగర్ మండలం దగ్గి గ్రామం వద్ద పైప్ లైన్ పనుల్లో రాయి ఏర్పడి పనులు ఆగిపోయాయని, బ్లాస్టింగ్ చేయవలసి ఉన్నదని, ఆర్డీఓ అనుమతి కావాలని ఇంజనీరింగ్ అధికారులు కోరగా వెంటనే అనుమతించాలని ఆర్డీఓ కు కలెక్టర్ సూచించారు. మరికొంత కల్వర్టు ల పనులు అటవీ భూముల్లో చేయవలసి ఉన్నందున జిల్లా అటవీ అధికారి అనుమతులు కావాలని తెలుపగా, అట్టి అనుమతులు ఇవ్వాలని డి.ఎఫ్. ఒ. ను కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారి 44 వెంబడి పైప్ లైన్ వేయుటకు ఎన్.హెచ్. ప్రాజెక్ట్ డైరెక్టర్ అనుమతులు కావాలని కోరగా, వెంటనే అనుమతించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పనుల్లో భాగంగా 41 కి.మీ. పైప్ లైన్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తిచేసి నీరు సరఫరా చేయాలని కలెక్టర్ మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం మల్లన్న గుట్ట వద్ద ఉన్న నీటి శుద్ధి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. నీటి శుద్ధి విధానం, నాణ్యత లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. నిజామాబాద్ కే.రాజేంద్ర కుమార్, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సి.ఈ. ఒ. చందర్, ఈఈలు నరేష్, రమేష్, డిప్యూటీ ఈ ఈ లు నవీన, కే.ఎల్.ఎస్.ఆర్. గుత్తే దారు అర్షిద్ అలీఫ్, ఇతర ఇంజనీర్లు, పాల్గొన్నారు.

## ప్రాజెక్ట్ మన దేశానికి అత్యంత ఉపయోగకరమైనవి

### - నేడు అబ్దుల్ కలాం జయంతి నాడు శంకుస్థాపన పనులు ప్రారంభించదం హర్షణీయం

### - కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్













నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

మంగళవారం వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం దామగుండం అటవీ ప్రాంతం నందు (వి ఎల్ ఎఫ్) వెరీ లో ఫ్రీక్వెన్సీ నేవీ రాడార్ కేంద్రంను రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి , నేవీ అధికారులతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రాజెక్ట్ దేశానికి అత్యంత ఉపయోగకరమైనదని , దేశం యొక్క బలమైన , భద్రత కోసం ఈ రకమైన స్టేషన్లు మన దేశానికి అత్యంత ముఖ్యమైనవి అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌కి కృతజ్ఞతలు తెలిపారు. దేశ భద్రత రక్షణ విషయంలో రాజకీయాలు చేయడం లేదని అన్నారు. పూర్వం కమ్యూనికేషన్ , సమాచారం కోసం ఈగల్ ,ఇతర పక్షులను ఉపయోగించే వారని, కమ్యూనికేషన్ వ్యవస్థను వేగంగా అభివృద్ధి చేస్తున్నామని , ఇతర కమ్యూనికేషన్‌ల వ్యవస్థను బలోపేతం చేస్తు ఉపయోగిస్తున్నామన్నారు. గత ముప్పై సంవత్సరాల నుండి మన దేశం కమ్యూనికేషన్ వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. దేశం బలమైన మిలిటరీని నిర్మించడానికి కట్టుబడి ఉందని , కొందరు వ్యక్తులు ఈ ప్రాజెక్ట్ గురించి తప్పుడు సమాచారాన్ని సృష్టిస్తున్నారని అన్నారు. ఈ ప్రాజెక్ట్ వల్ల పర్యావరణానికి హాని కలిగించదని పర్యావరణానికి ప్రకృతికి ఎలాంటి నష్టం జరగదని అన్నారు. దేశ రక్షణ భద్రత విషయంలో కేంద్రం మరింత కట్టుబడి పనిచేస్తుందని అన్నారు.

రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణ శాఖకు సంబంధించి నేవీ రాడార్ స్టేషన్ ను ప్రారంభించుకోవడం హర్షనీయమని, మిషన్ ను తాయారు చేసే అన్ని వ్యవస్తలు హైదరాబాద్‌లో దుర్తింపు పొందినవని, దేశాముంటేనే మనముంటామని ,మనముంటేనే ప్రాంత ముంటుందని అన్నారు. దేశ బద్రతకు సంబంధించిన విషయంలో రాజి పడకూడదని ఈ కార్యక్రమాన్ని ముందుకు కొనసాగించాలని కేంద్ర మంత్రిని కోరడం జరిగిందన్నారు. దేశ బద్రతకు ముప్పు ఏర్పడే పరిస్టితుల నుండి కాపాడే రాడార్ కేంద్రాన్ని ప్రారంభిచడం హర్షనీయమన్నారు. 1990 సవత్సరం లో ఈ ప్రాజెక్ట్ తమిళనాడు లో ప్రారంభించారన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి నష్టం జరుగాలేదన్నారు. ఈ ప్రాజెక్ట్ వల్ల పర్యావరణానికి ఎలాంటి నష్టం వాటిల్లదని అన్నారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ,, ఎం పి లు కొండా విశ్వేశ్వరరెడ్డి, డికే అరుణ, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి, శాసనసభ్యులు రాంమోహన్ రెడ్డి, కాలే యాదయ్య, బి మనోహర్ రెడ్డి, నేవీ చీఫ్ అడ్మిరల్ ది నిష్ త్రిపాటి , సబ్ కలెక్టర్ ఉమా శంకేర్ ప్రసాద్, అదనపు కల్లెక్టర్ లింగ్యా నాయక్, ఉమా హారతి , నేవీ ఉన్నతాధికారులు, జిల్లా ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.